www.vishalabharati.com
epaper:vishalabharati.com

బుధవారం, హైదరాబాద్
17.04.2024
సంపుటి:2 సంచిక: 186

# విశాల భారతి

తెలుగు దిన పత్రిక

శ్రీ రామ నవమి సందర్భంగా రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. భద్రాద్రి సీతారామ స్వాముల వారి ఆశీస్సులతో దేశంలోని ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలని ఆ భగవంతుడిని ప్రార్థించారు. భద్రాద్రి శ్రీరాముని క్షేత్ర ప్రాధాన్యాన్ని దేశమంతటికీ చాటేలా ఘనంగా నవమి వేడుకలు నిర్వహించాలని ముఖ్యమంత్రి అధికారులకు ఆదేశించారు. భక్తులకు ఏమాత్రం అసౌకర్యం తలెత్తకుండా తగిన ఏర్పాట్లు చేయాలని చెప్పారు.








# కాంగ్రెస్ సర్కారు ఏడాది కూడా ఉండదు

- స్వయంగా ముఖ్యమంత్రే బీజేపీలోకి జంప్ అవుతారేమో..
- ఆ పార్టీకి వచ్చేవి రెండే ఎంపీ సీట్లు
- అప్పుడప్పుడు లిల్లి పుట్ గాళ్లు పవర్ లోకి వస్తుంటారు
- పట్టించుకోవాల్సిన అవసరం లేదు
- పోలీసులూ జర భద్రంగా ఉండండి
- అమాయకులైన మా కార్యకర్తల జోలికొస్తే ఊరుకోం
- అంబేద్కర్ బొమ్మకు పూలు పెట్టలేదు..
- నేను నిర్మించాననే అలా చేశారు
- మరి సచివాలయంలో ఎందుకు ఉంటున్నారు?
- లిల్లి పుట్ గాళ్లకు అంబేద్కర్ మీదున్న గౌరవం ఇదేనా?
- కాంగ్రెస్ పై యుద్ధం చేద్దాం
- రైతులరా పోస్టు కార్డు ఉద్యమం చేపట్టండి
- బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**


కాంగ్రెస్ పార్టీ ఏడాది కూడా ఉండదని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అన్నారు. స్వయంగా ముఖ్యమంత్రే బీజేపీలోకి జంప్ కావొచ్చని అనుమానం వ్యక్తం చేశారు. ఆ పార్టీకి రెండండే రెండు ఎంపీ సీట్లు మాత్రమే వస్తాయని చెప్పారు. తన రాజకీయ ఎదుగుదలలో మెతుకు సీమది కీలక పాత్ర అని కేసీఆర్ అన్నారు. లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా సంగారెడ్డిలోని సింగూరు చౌరస్తాలో ఏర్పాటు చేసిన 'బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభ'లో ఆయన పాల్గొని ప్రసంగించారు. తెలంగాణ ఆకాంక్షలు నెరవేరాలంటే పార్లమెంట్‌లో బీఆర్ఎస్ సభ్యులు ఉండాలన్నారు. మెదక్ జిల్లా ప్రజలు ఇచ్చిన ధైర్యంతోనే తెలంగాణ సాధించానన్నారు. 'అంబేద్కర్‌ను గుండెల్లో పెట్టుకోవాలనే సచివాలయం ఎదురుగా 125 అడుగుల విగ్రహం పెట్టుకున్నాం. ఆయన జయంతి రోజున విగ్రహం దగ్గరకు ఈ ప్రభుత్వం వెళ్లనేలేదు. కనీసం పూలు పెట్టలేదు..నివాళులర్పించలేదు. నేను నిర్మించానని అంబేద్కర్ విగ్రహం వద్దకు వెళ్లలేదు. మరి సచివాలయం నేనే నిర్మించా.. అందులో కూర్చుంటున్నారు కదా! యాదాద్రి ఆలయం నేనే నిర్మించా.. మూసేస్తారా? అంబేద్కర్‌ను అవమానిస్తే చూస్తూ కూర్చుందామా? అవమానించిన వారికి ఎన్నికల్లో బుద్ధి చెప్పాలి. డిసెంబరు 9న రుణమాఫీ చేస్తామన్నారు. నాలుగు నెలలు గడిచినా చేయలేదు. మళ్లీ.. ఆగస్టు 15లోపు అంటున్నారు. వెంటనే రూ.2లక్షల రుణమాఫీ చేయాలి. దీని కోసం కాంగ్రెస్ ప్రభుత్వంపై యుద్ధం చేద్దాం. రుణమాఫీ, వరికి బోనస్ కోసం పోస్టుకార్డు ఉద్యమం చేయాలి.అప్పుడప్పుడూ లిల్లీ పుట్ గాళ్లు పవర్ లోకి వస్తుంటారని ఎద్దేవా చేశారు. పోలీసులు మిగతా 2లో

# యూపీఎస్సీ ఫలితాలు విడుదల

## సత్తా చాటిన తెలుగు విద్యార్థులు

- తొలి ప్రయత్నంలోనే అనన్యరెడ్డికి మూడో ర్యాంకు
- కోచింగ్ తీసుకోకుండా సొంత ప్రిపరేషన్‌తోనే విజయం
- సమాజానికి సేవ చేయాలనే ఉద్దేశంతో సివిల్స్ ఎంపిక : అనన్యరెడ్డి
- తొలి ప్రయత్నంలోనే ఓయూ విద్యార్థి కౌశిక్
- 82వ ర్యాంక్ జై సింహారెడ్డి 104, కిరణ్ 568, ప్రణయ్ 554, అనిల్ 764 ,హనిత 887 ర్యాంక్ లు
- వెయ్యి ర్యాంక్ లోపు నలుగురు విద్యార్థులు
- అభినందించిన రాష్ట్ర సిఎం రేవంత్ రెడ్డి



**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

అఖిల భారత సర్వీసుల్లో నియామకాల కోసం యూపీఎస్సీ(UPSC) నిర్వహించిన సివిల్స్ తుది ఫలితాలు తాజాగా విడుదల కాగా మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన అనన్యరెడ్డి మూడో ర్యాంకు సాధించారు. ఎటువంటి కోచింగ్ తీసుకోకుండానే, మొదటి ప్రయత్నంలోనే ఆలిండియా మూడో ర్యాంక్ సాధించారు. రోజుకు 1214 గంటలు చదివానని ఆమె చెబుతున్నారు.పదో తరగతి వరకు మహబూబ్‌నగర్ లో చదివిన అనన్య, ఇంటర్ విద్యను హైదరాబాద్‌లో అభ్యసించారు. ఢిల్లీలోని మెరిండా హౌస్ కాలేజీలో డిగ్రీ చదివిన ఆమె ఎవరి దగ్గరా శిక్షణ తీసుకోకుండానే ఈ ఘనతను సాధించారు. మిగతా 2లో



# ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్

- వరుస ఘటనలతో మావోయిస్టులకు ఎదురుదెబ్బలు
- 29 మంది మావోయిస్టులు మృతి
- జిల్లా ఎస్పీ ఇంద్రకల్యాణ్ ధృవీకరణ

**విశాలభారతి, నేషనల్ బ్యూరో:**

సార్వత్రిక ఎన్నికల వేళ ఛత్తీస్‌గఢ్‌లో జరిగిన భారీ ఎన్‌కౌంటర్లో 29 మంది మావోయిస్టులు మృతి చెందారు. కాంకేర్‌లోని చోటేబైథియా పీఎస్ పరిధి కల్పర్ అడవిలో జరిగిన ఎదురుకాల్పుల్లో బీఎస్ఎఫ్ ఇన్‌స్పెక్టర్, ఇద్దరు జవాన్లకు గాయాలు అయ్యాయి. ఘటనాస్థలంలో ఏకే 47, మూడు ఇన్సాస్ రైఫిల్స్ సహా మొత్తం పదికిపైగా అధునాతన తుపాకులను స్వాధీనం చేసుకున్నారు. సరిహద్దు భద్రతా దళం (బీఎస్ఎఫ్), డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్ మిగతా 2లో

# గల్ఫ్ బాధితులను ఆదుకుంటాం

- వారి కోసం ప్రత్యకంగా శిక్షణ
- ప్రజాభవన్ లో స్పెషల్ గా ఆఫీస్
- ఇక నుంచి ఏజెంట్లకు చట్టబద్ధత
- ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి
- గల్ఫ్ కార్మికులతో ప్రత్యేక సమావేశం



**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

గల్ఫ్ ఏజెంట్లకు చట్టబద్ధత ఉండేలా చర్యలు తీసుకుంటామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. వారి ద్వారా మాత్రమే కార్మికులు విదేశాలకు వెళ్లాలని, వారం రోజుల పాటు శిక్షణ కూడా ఇచ్చేలా వ్యవస్థ ఉండాలన్నారు. గల్ఫ్ కార్మిక సంఘాల మిగతా 2లో

# భట్టికి మొండిచేయి?

- ఖమ్మం టికెట్ పొంగులేటి సోదరుడికే..
- అతి త్వరలో అధికారిక ప్రకటన విడుదల చేసే చాన్స్
- తన భార్యకు టికెట్ ఇప్పించుకొనేందు భట్టి విశ్వ ప్రయత్నం
- పరిగణనలోకి తీసుకోని కాంగ్రెస్ హై కమాండ్
- ఇప్పటికే భట్టి సోదరుడు మల్లు రవికి నాగర్ కర్నూల్ టికెట్ అందుకే పక్కకు పెట్టారా?
- ముఖ్యమంత్రి రేవంత్ సపోర్ట్ పొంగులేటికే..

మిగతా 2లో

# మమ్మల్ని చంపుతారేమో..



- ఒవైసీ బ్రదర్స్ ను జైలుకు పంపే కుట్ర
- జైల్లో స్లో పాయిజన్ ఇచ్చి చంపేస్తారేమో..
- దేశంలో పరిస్థితులు ఏం బాగాలేవు
- హైదరాబాద్ లో మేమెంతో స్ట్రాంగ్ గా ఉన్నాం
- ఎవరికీ భయపడబోం
- చాంద్రాయణగుట్ట ఎమ్మెల్యే అక్బరుద్దీన్ వ్యాఖ్యలు

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

ఎంఐఎం కీలక నేత, చాంద్రాయణ గుట్ట ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఒవైసీ సంచలన వ్యాఖ్యలు చేశారు. దేశంలో పరిస్థితులు ప్రస్తుతం దారుణంగా ఉన్నాయన్నారు. మా ఇద్దరు బ్రదర్స్‌ను జైలుకు పంపాలని చూస్తున్నారని ఆరోపించారు. జైలులో వైద్యం పేరుతో స్లో పాయిజన్ ఇచ్చి.. లేదా గన్‌తో కాల్చి మమ్మల్ని హత్య చేస్తారనిపిస్తోందన్నారు. అయితే తాము ఇలాంటి వాటికి భయపడబోమన్నారు. హైదరాబాద్‌లో తాము చాలా బలంగా ఉన్నామని.. అందుకే మమ్మల్ని ఓడించేందుకు ప్రయత్నిస్తున్నారని తెలిపారు. మిగతా 2లో

# రాజ్యాంగాన్ని గౌరవిస్తాం




**విశాలభారతి,నేషనల్ బ్యూరో:**

రానున్న ఎన్నికలు రాజ్యాంగ వ్యతిరేకులను శిక్షిస్తాయని ప్రధాని మోడీ వ్యాఖ్యానించారు. బిహార్‌లోని గయలో జరిగిన ఎన్నికల ర్యాలీలో మోదీ పాల్గొని ప్రసంగించారు. దేశాన్ని 'వికసిత భారత్'గా మార్చేందుకు కేంద్రం చేస్తున్న ప్రయత్నాలను రాజ్యాంగానికి వ్యతిరేకంగా కొందరు అడ్డుకుంటున్నారని విపక్ష కూటమిపై విరుచుకుపడ్డారు. అటువంటి వారిని శిక్షించేందుకే ఈ ఎన్నికలు జరుగుతున్నాయని మంగళవారం అన్నారు. ఆర్జేడీ, కాంగ్రెస్ సహా ప్రతిపక్ష నేతలు రాజ్యాంగం పేరుతో రాజకీయాలు మిగతా 2లో



# కాంగ్రెస్ మీద భ్రమలు పోయినయి

- మే 13న హస్తం పార్టీకి కర్రు కాల్చి వాతపెట్టాలె
- కాంగ్రెస్ పార్టీ ఓ విషసర్పం
- కొందరు లీడర్లు పోయినా ఇబ్బంది లేదు
- అధికారం కోసం వస్తారు.. అధికారం పోగానే పోతారు
- ఆదిలాబాద్‌లో గెలుపు మనదే
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

వివరాలు 2లో

# కాంగ్రెస్ సర్కారు ఏడాది కూడా ఉండదు

మొదటిపేజీ తరువాయి

ఓవర్ యాక్షన్ చేస్తే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు.

## స్వయంగా ముఖ్యమంత్రే జంప్ కొడతారేమో..

హామీలు అమలు చేయాలని అడిగితే బూతులు తిడుతున్నారు. నేను పదేళ్లు సీఎంగా ఉన్నా.. ఏ నాడూ ఇలా మాట్లాడలేదు. ఎవరినీ వేధించలేదు, దౌర్జన్యం చేయలేదు. ఆలోచించకుండా ఓటు వేసి ఇప్పటికే దెబ్బతిన్నాం. ప్రజాస్వామ్యంలో బాగా ఆలోచించి ఓటు వేయాలి. మేం కడుపులో పెట్టుకుని కాపాడుకున్న రైతులు ఇవాళ ఆగం అయ్యారు. రైతు బంధు లేదు, రైతు బీమా లేదు, సాగుకు కరెంటు లేదు. కాంగ్రెస్ ఐదేళ్లు అధికారంలో ఉండాలి, అప్పుడే మంచి.. చెడుకి మధ్య తేడా తెలుస్తుంది. కానీ, ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది కూడా ఉండేలా లేదు. ఎవరు ఎప్పుడు బీజేపీలో చేరుతారో తెలియదు. స్వయంగా ముఖ్యమంత్రే జంప్ కొడతారేమో తెలియదు. బీజేపీకి ఓటు వేసినా.. మంజీరా నదిలో వేసిన ఒకటే. భాజపా మనకు అక్కరకు రాని చుట్టం, దాన్ని వదిలేసుకోవాలి" అని కేసీఆర్ అన్నారు.



# సిఎం గజినీలా ప్రవర్తిస్తున్నారు

## ఏలేటి మహేశ్వర్ రెడ్డి

విశాలభారతి,స్టేట్ బ్యూరో:

సీఎం రేవంత్ రెడ్డి గతంలో చేసిన ప్రకటనలు మరిచిపోయి గజినీలా ప్రవర్తిస్తున్నారని బీజేపీ ఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి విమర్శించారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలే అమలు చేయలేదని, ఇప్పుడు కొత్తగా మళ్లీ హామీలు ఇస్తున్నారని మండిపడ్డారు. మంగళవారం ఆయన బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. ఓటమి భయంతో రేవంత్ రెడ్డికి రైతులమీద ప్రేమ పుట్టుకొచ్చిందని ఆయన విమర్శించారు. అమలు చేయలేని హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పంటకు బోనస్ ఇవ్వాలంటే రూ.11 వేల కోట్లకుపైగా అవసరమని గుర్తు చేశారు. కానీ ప్రభుత్వం వ్యవసాయ రంగానికి రూ.19,756 కోట్లు మాత్రమే కేటాయించిందన్నారు. ఇప్పుడు పార్లమెంట్ ఎన్నికల్లో ఓట్లను దండుకునేందుకే ఆగస్టు 15 నాటికి రుణమాఫీ అంటూ కొత్త నాటకం మొదలు పెట్టారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన డిక్లరేషన్లలో ఎన్నింటిని అమలు చేశారో చెప్పాలని ఏలేటి మహేశ్వర్ రెడ్డి డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి ఇంకా పీసీసీ అధ్యక్షుడిగా వ్యవహరిస్తున్నారని, ముఖ్యమంత్రిగా బాధ్యతగా ప్రవర్తించాలని సూచించారు. బీజేపీ అధికార ప్రతినిధి కాసం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు అమలు చేయలేక బీజేపీపై బురద చల్లుతున్నదని మండిపడ్డారు. పొన్నం ప్రభాకర్ కల్లు తాగిన కోతి మాదిరిగా శ్రుతి మించి మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. పొన్నం 2009లో రాజశేఖర్ రెడ్డి భిక్షతో గెలిచి, తర్వాత అదే కుటుంబాన్ని ఇష్టం వచ్చినట్లు తిట్టారన్నారు. ప్రధాని మోదీ మళ్లీ గెలిస్తే రాజకీయ సన్యాసం చేస్తావా? అని సవాలు విసిరారు. నాలుగు నెలలు కాలంలో బీసీలకు కాంగ్రెస్ ఏం చేసిందో చెప్పాలని డిమాండ్ చేశారు.



# యూపీఎస్సీ ఫలితాలు విడుదల

మొదటిపేజీ తరువాయి

ఎంతో కఠినమైన సివిల్స్‌లో ప్రిలిమ్స్, మెయిన్స్, ఇంటర్వ్యూలలో ఎదురయ్యే కఠిన సవాళ్లను ఎదుర్కొని నిలవడం ఆషామాషీ వ్యవహారం కాదు. అలాంటిది తొలి ప్రయత్నంలోనే కోచింగ్ కూడా తీసుకోకుండా దాదాపు సొంత ప్రిపరేషన్‌తోనే సివిల్స్‌లో జాతీయస్థాయిలో మూడో ర్యాంకుతో భళా అనిపించారు అనన్య రెడ్డి. ఇంటర్వ్యూ తర్వాత సివిల్స్‌కు ఎంపిక అవుతానని భావించినప్పటికీ, మూడో ర్యాంకు వస్తుందని మాత్రం అస్సలు అనుకోలేదని ఆమె చెప్పారు. చదివే సమయంలో ఒత్తిడికి గురికాకుండా క్రికెట్ చూడటం, నవలు చదవడం చేస్తున్నట్లు తెలిపారు. నిజం చెప్పాలంటే ప్రతికూల సమయాల్లో సైతం రాణించాలంటే ఎలా మెలగాలో విరాట్ కోహ్లీనే తనకు ప్రేరణ అని చెబుతున్నారు. సమాజానికి సేవ చేయాలనే ఉద్దేశంతో చిన్ననాటి నుంచే సివిల్స్ చదవాలని నిర్ణయించుకున్నట్లు అనన్య చెప్పారు. తమ కుమార్తె మూడో ర్యాంకు సాధించటం పట్ల తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు.

సివిల్స్‌కు ఎంపిక కావడమే లక్ష్యంగా క్యాప్ జెమినీలో ఉద్యోగం వదులుకొని మెయిన్స్‌కు ప్రిపేర్ అయిన కౌశిక్, తొలి ప్రయత్నంలోనే 82వ ర్యాంకుతో సత్తా చాటారు. ఓయూలో సివిల్ ఇంజినీరింగ్‌లో బీటెక్ పూర్తి చేసిన ఆయన దిల్లీలో ఎంబీఏ చేశారు. అందరూ చదివినట్లే చదివానని, రోజుకు ఎనిమిది, తొమ్మిది గంటల పాటు ప్రిపేర్ అయినట్లు ఆయన చెప్పారు. యూపీఎస్సీ సివిల్స్ పరీక్ష ఫలితాల్లో ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన నలుగురు వెయ్యిలోపు ర్యాంకులను సాధించారు. హనుమకొండ జిల్లాకు చెందిన జై సింహారెడ్డి 104 ర్యాంక్ సాధించగా, వరంగల్ జిల్లా గీసుకొండ మండలం అనంతారం గ్రామానికి చెందిన కిరణ్ 568 ర్యాంక్ సాధించారు. జనగామ జిల్లా రఘునాథపల్లికి చెందిన ప్రణయ్ 554 ర్యాంకును సొంతం చేసుకోగా, వరంగల్ జిల్లా శివనగర్‌కు చెందిన అనిల్ 764 కైవసం చేసుకున్నారు.

విధి వంచించినా విశ్వాసం ఆమెను నిలబెట్టింది. కాళ్లు కదలకపోయినా, పట్టువిడవని సంకల్పం తనను ముందుకు నడిపింది. ఊహించని అనారోగ్యం ఇంటికే పరిమితం చేసినా కదల్లేని స్థితిలో కళాశాలకు దూరమైనా, చదువును మాత్రం ఏనాడు దూరం చేసుకోలేదు. దూరవిద్య ద్వారా చదువులు పూర్తిచేసి, కుటుంబం, గురువుల సహకారంతో దేశంలోనే అత్యున్నత కొలువులకు ఎంపికయ్యారు. విశాఖపట్నానికి చెందిన హనిత. తాజాగా వెలువడిన సివిల్స్ ఫలితాల్లో 887 ర్యాంకు సాధించి, ఆమె అందరినీ ఆశ్చర్యానికి గురిచేశారు. సమాజంలో అందరికీ విద్య అందించటమే లక్ష్యం అంటున్నారు.

## సిఎం రేవంత్ అభినందనలు

అఖిల భారత సర్వీసులు 2023 ఫలితాల్లో విజయం సాధించిన తెలుగు రాష్ట్రాల అభ్యర్థులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందనలు తెలియజేశారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుంచి ఈసారి దాదాపు 50 మందికి పైగా సివిల్స్‌కు ఎంపిక కావడం గర్వకారణమని అన్నారు. జాతీయ స్థాయిలో మూడవ ర్యాంకు సాధించిన పాలమూరుకు చెందిన దోనూరి అనన్య రెడ్డికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# రాజ్యాంగాన్ని గౌరవిస్తాం



మొదటిపేజీ తరువాయి

చేస్తున్నారని, అసత్యాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఎన్డీయే రాజ్యాంగాన్ని గౌరవిస్తుందని ప్రధాని పేర్కొన్నారు. ఈ ఎన్నికలు 'వికసిత భారత్', 'వికసిత బిహార్' కోసమని తెలిపారు. ఆర్జేడీ అవినీతికి ప్రతీక అని మోదీ ఆరోపించారు. వారి పాలనలో అవినీతి పరిశ్రమలా అభివృద్ధి చెందిందని ఎద్దేవా చేశారు. ఆర్జేడీ, కాంగ్రెస్‌లు సామాజిక న్యాయం పేరుతో రాజకీయాలు చేస్తున్నాయని ఆయన ఆరోపించారు. ర్యాలీలో పాల్గొనడానికి ముందు ప్రధాని ఎక్స్‌లో పోస్టు చేశారు. "ప్రజాస్వామ్యానికి మాతృభూమి అయిన బిహార్ ఈ లోక్‌సభ ఎన్నికల్లో భాజపా ఎన్డీఏ కూటమికి అపూర్వమైన విజయాన్ని అందించాలని సంకల్పించింది. ఈరోజు మరోసారి, నా కుటుంబసభ్యులను కలిసే అవకాశం లభించింది. గయ, పూర్ణియాలో జరిగే బహిరంగ సభలో నేను బిహార్ ప్రజల ప్రేమ, ఆశీర్వాదాలను అందుకుంటాను." అని తెలిపారు. బిహార్ మాజీ ముఖ్యమంత్రి, హిందుస్థానీ అవామ్ మోర్చా (హెచ్ఏఎం) వ్యవస్థాపకుడు జితన్ రామ్ మాంఝీ గయా నుంచి ఎన్డీఏ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు.

# ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్

మొదటిపేజీ తరువాయి

(డీఆర్‌జీ) బృందాలు మంగళవారం సంయుక్త సెర్చ్ ఆపరేషన్ నిర్వహిస్తుండగా ఈ ఎన్‌కౌంటర్ జరిగిందని జిల్లా ఎస్పీ ఇంద్రకల్యాణ్ తెలిపారు. ఈ అడవిలో ఇంకా సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతోందని చెప్పారు. మావోయిస్టుల ఎదురుకాల్పుల్లో గాయపడిన పోలీసులు, బీఎస్ఎఫ్ సిబ్బందిని ఆస్పత్రులకు తరలించేందుకు అదనపు బలగాలను కల్పర్ అడవులకు పంపించామని వెల్లడించారు. చనిపోయిన మావోయిస్టుల్లో అగ్రనేత శంకర్‌రావు కూడా ఉన్నారని తెలుస్తోంది. ఆయన తలపై రూ.25 లక్షల రివార్డు ఉందని పోలీసు వర్గాలు చెబుతున్నాయి. చనిపోయిన మావోయిస్టుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు అంటున్నారు. కాంకేర్ జిల్లాలోని కల్పర్ అడవుల్లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో చనిపోయిన 29 మంది సీపీఐ మావోయిస్టు కార్యకర్తల మృతదేహాలు స్వాధీనం చేసుకున్నామని బీఎస్ఎఫ్ ప్రకటించింది. ఘటనా స్థలం నుంచి 7 ఏకే సిరీస్ రైఫిళ్లు, 3 నాస్ లైట్ మెషిన్ గన్‌లను స్వాధీనం చేసుకున్నామని వెల్లడించింది.

ఈనెల 19న దేశంలో పోలింగ్ ప్రక్రియ మొదలు కానున్న నేపథ్యంలో మావోయిస్టుల ఏరివేత కోసం మంగళవారం తెల్లవారుజాము నుంచి భద్రతా బలగాలు, పోలీసులతో కూడిన స్పెషల్ టీమ్ ప్రత్యేక ఆపరేషన్ నిర్వహించింది. ఈ క్రమంలో భద్రతా బలగాలకు అడవుల్లో తారసపడిన మావోయిస్టులు కాల్పులు జరిపారు. వారిని ప్రతిఘటించేందుకు భద్రతా బలగాలు జరిపిన కాల్పుల్లో 29 మంది మావోయిస్టులు చనిపోయారని తెలిపారు.

# కేసీఆర్ ఇంటి ముందు క్షుద్రపూజలు

- నందినగర్ నివాసం బయట ఘటన
- పోలీసుల తనిఖీలు

విశాలభారతి,స్టేట్ బ్యూరో:

మాజీ సీఎం కేసీఆర్ ఇంటి ఆవరణంలో క్షుద్రపూజలు కలకలం రేపాయి. త్వరలో ఎన్నికలు రానున్న సమయంలో ఈ ఘటన తెలంగాణ రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని నందినగర్‌లో మంగళవారం కేసీఆర్ నివాసం పక్కనే ఉన్న ఓపెన్‌ప్లాట్‌లో నిమ్మకాయలు, పూజా సామాగ్రి కనిపించడంతో భయాందోళనలు నెలకొన్నాయి. మంగళవారం మధ్యాహ్నం కేసీఆర్ ఇంటి పక్కనున్న ప్లాటులో నిమ్మకాయలు, ఎర్రని వస్త్రం, పసుపు, కుంకుమ, బొమ్మ, వెంట్రుకలు తదితర వస్తువులను స్థానికులు గుర్తించారు. నిన్న అర్ధరాత్రి ఈ ప్రాంతంలో క్షుద్ర పూజలు జరిగినట్టు చెబుతున్నారు. దీనిపై వెంటనే స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. హుటాహుటీన పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని క్షుద్రపూజలు జరిగిన ప్రాంతాన్ని పరిశీలించారు. క్లూస్ టీం కూడా ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించింది.

# కాంగ్రెస్ మీద భ్రమలు పోయినయి



విశాలభారతి,స్టేట్ బ్యూరో:

కాంగ్రెస్ అధికారంలోకి రాగానే కొంత మంది నాయకులు బీఆర్ఎస్‌ను వీడారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. ముధోల్, నిర్మల్, కాగజ్‌నగర్‌లో పెద్ద నాయకులు పోయారు. అధికారం రాగానే మా వద్దకు వచ్చారు. అధికారం పోగానే మళ్లీ పోయారు. చలిచీమలు కలిసి బలమైన సర్పాన్ని ఎలా చంపుతాయో.. అదే పద్ధతుల్లో ఈ కాంగ్రెస్ అనే విషసర్పాన్ని గులాబీ జెండా కప్పుకున్న చలి చీమలే చావుదెబ్బ కొడుతాయని కేటీఆర్ పేర్కొన్నారు. ఆదిలాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన విస్తృత స్థాయి సమావేశంలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు.

పార్లమెంట్ ఎన్నికల్లో గట్టిగా పోరాడితే.. పక్కాగా గెలుస్తాం. ఆదిలాబాద్‌లో త్రిముఖ పోటీ ఉంటుంది. బీజేపీ, కాంగ్రెస్‌పై ప్రజలు మంట మీద ఉన్నారు. మొన్న ఇచ్చిన హామీలను ప్రజల్లోకి తీసుకెళ్దాం. లంబాడా, ఆదివాసీ సోదరులకు 10 శాతం రిజర్వేషన్లు కల్పించాం. పోడు భూములకు పట్టాలు ఇచ్చుకున్నాం. సేవాలాల్ జయంతిని అధికారికంగా జరుపుకున్నాం. కుమ్రం భీం జల్ జంగల్ జమీన్ అని అంటే దాన్ని ఆచరణలో చేసి చూపించారు కేసీఆర్. ఇంటింటికి నీళ్లు ఇచ్చారు. ప్రతి ఎకరాకు సాగు నీరు అందించారు. హరితహారం పేరుతో జంగల్‌ను కాపాడారు. కుమ్రం భీం ఆశయాలను అలా కేసీఆర్ ముందుకు తీసుకుపోయారు. నాటి ప్రభుత్వాలు కుమ్రం భీంను గుర్తించలేదు, పట్టించుకోలేదు. జోడెన్‌ఘాట్‌లో కుమ్రం భీం స్మారక విగ్రహాన్ని ఏర్పాటు చేసి, అధికారికంగా జయంతి, వర్ధంతి ఉత్సవాలు నిర్వహించి, నిజమైన నివాళులర్పిచాం. కొత్తగా ఆసిఫాబాద్ జిల్లా ఏర్పాటు చేసి కుమ్రం భీం పేరు పెట్టి ఆయన ఆశయాలను నెరవేర్చాం అని కేటీఆర్ తెలిపారు.

ఆనాడు ఇంద్రవెల్లిలో కాల్పులు జరిపింది కాంగ్రెస్ ప్రభుత్వమే. అదే ఇంద్రవెల్లికి రేవంత్ రెడ్డి వస్తాడు. సిగ్గు లేకుండా, మాటల్లో నిజాయితీ లేకుండా అమరవీరులకు క్షమాపణ చెప్పకుండా గిరిజనులను కాంగ్రెస్ పార్టీ మోసం చేస్తుంది. ఇవన్నీ గ్రామాల్లో వివరించాలి. కాంగ్రెస్ ప్రభుత్వం మీద ప్రజలకు ఉన్న భ్రమలు తొలగిపోయాయి. మే 13న కర్రుకాల్చి వాత పెట్టాలని చూస్తున్నారు. బీఆర్ఎస్‌ను గెలిపించాలని ప్రజలు సిద్ధంగా ఉన్నారు. అధికారం శాశ్వతం కాదు.. పోయింది అధికారం మాత్రమే.. కార్యకర్తల్లో పోరాట పటిమ తగ్గలేదు. గ్రామాల్లో కార్యకర్తలు గట్టిగా ఉన్నారు. పంచాయతీ, ఎంపీటీసీ, జడ్పీటీసీ, సొసైటీ ఎన్నికల్లో ఎగిరేది గులాబీ జెండానే అని కేటీఆర్ తేల్చిచెప్పారు.



# కవిత బెయిల్ విచారణ వాయిదా

- సెలవులో న్యాయమూర్తి
- ఈనెల 22 లేదా 23న విచారణ

విశాలభారతి,స్టేట్ బ్యూరో:

ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు మరోసారి చుక్కెదురైంది. కవిత బెయిల్ పిటిషన్ వాయిదా పడింది. ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి సెలవులో ఉండడంతో వాయిదా పడింది. ఈనెల 22 లేదా 23న ఆమె బెయిల్ పిటీషన్‌పై వాదనలు జరగనున్నాయి. అంతకుముందు కుమారుడి పరీక్షల నిమిత్తం మధ్యంతర బెయిల్ ఇవ్వాలని పిటిషన్ దాఖలు చేశారు కవిత. కాగా మధ్యంతర బెయిల్ ఇవ్వలేమని కోర్టు స్పష్టం చేసింది. ఈడీ విచారణలో ఉన్నందున బెయిల్ ఇవ్వలేమని రౌస్ అవెన్యూ కోర్టు స్పష్టం చేసింది. దీంతో కవిత సాధారణ బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. ముందుగా ఏప్రిల్ 20న బెయిల్ పిటిషన్‌పై విచారణ జరిపిస్తామన్నారు. కాగా దాన్ని ఏప్రిల్ 16కు మార్చారు. సీబీఐ ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి సెలవులో ఉండటంతో కవిత బెయిల్ పిటిషన్ వాయిదా పడింది. ఈ నెల 22న లేదా 23 విచారణ జరిగే అవకాశముంది.

# గల్ఫ్ బాధితులను ఆదుకుంటాం

మొదటిపేజీ తరువాయి

నేతలతో హైదరాబాద్‌లోని తాజ్ డెక్కన్‌లో సీఎం రేవంత్‌రెడ్డి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా నేతలు వివిధ సమస్యలను ఆయన దృష్టికి తీసుకొచ్చారు. సీఎం మాట్లాడుతూ.. రాష్ట్రంలో 15 లక్షల కుటుంబాలు గల్ఫ్ ఉపాధిపై ఆధారపడి ఉన్నాయన్నారు. వారిని ఆదుకునేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టినట్లు తెలిపారు. తెలంగాణ గల్ఫ్, ఓవర్సీస్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డు పెట్టాలని నిర్ణయించామన్నారు.

"గల్ఫ్ కార్మికుల సహాయార్థం ప్రజాభవన్‌లో ప్రత్యేక కార్యాలయం ఏర్పాటు చేస్తాం. సీనియర్ ఐఏఎస్ నేతృత్వంలో ప్రత్యేక వ్యవస్థను తీసుకొస్తాం. ఉపాధి కోసం వెళ్లిన వారి వేతనాలు, బాగోగులు కూడా చూసుకోవాలి. కొన్ని దేశాలు, రాష్ట్రాలు అవలంబిస్తున్న విధానాలపై అధ్యయనం చేస్తున్నాం. ఓవర్సీస్ కార్మికుల కోసం పిలిప్పీన్స్, కేరళలో మంచి విధానం అమల్లో ఉంది. అన్నీ అధ్యయనం చేసిన తర్వాత తెలంగాణ ప్రభుత్వం కూడా సమగ్ర విధానం రూపొందిస్తుంది. గల్ఫ్ కార్మికులు చనిపోతే వారి కుటుంబాలకు రూ.5 లక్షల ఆర్థిక సాయం చేయాలని ఇప్పటికే నిర్ణయించాం" అని తెలిపారు.

# మమ్మల్ని చంపుతారేమో..

మొదటిపేజీ తరువాయి

ఎవరు ఎంత ప్రయత్నించినా గెలిచేది తామే అని అక్బరుద్దీన్ దీమా వ్యక్తం చేశారు. అయితే ఇటీవల అసదుద్దీన్ మాట్లాడుతూ.. కొన్ని దుష్టశక్తులు చంపుతామని బెదిరిస్తున్నారని.. కానీ తాను అంత ఈజీగా వెళ్లిపోయేవాడిని కాదన్నారు.

తమను చంపేందుకు కుట్ర జరుగుతోందన్న అక్బరుద్దీన్ వ్యాఖ్యలకు బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ కౌంటర్ ఇచ్చారు. ముస్లింలకు రెచ్చగొట్టేలా అక్బరుద్దీన్ ప్రచారం ఉందని మండిపడ్డారాయన. ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీ నేతల కాళ్లు పట్టుకునే చరిత్ర ఎంఐఎం పార్టీదన్నారు. భవిష్యత్‌లో తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం వస్తుందని.. అప్పుడు ఓవైసీ బ్రదర్స్‌కు ఎక్కడికి పంపించాలనేది డిసైడ్ చేస్తామని హాట్ కామెంట్స్ చేశారు .

ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ప్రచారంలో అక్బరుద్దీన్ ఓవైసీ ఇలాంటి వివాదాస్పద వ్యాఖ్యలు చేస్తూనే ఉంటారు. ఈ సారి హైదరాబాద్ లో బీజేపీ నుంచి గట్టి పోటీ ఉంటుందని ప్రచారం జరుగుతోంది. భారతీయ జనతా పార్టీ ఈ సారి సంప్రదాయ రాజకీయ నాయకుల్ని కాకుండా ఓ మహిళా అభ్యర్థిని నిలబెట్టింది. కొంపెల్ల మాధవీలత అభ్యర్థిగా ప్రకటించినప్పటి నుండి పాతబస్తీలోనే ఎక్కువగా ప్రచారం చేస్తున్నారు. ఆమె హిందుత్వ స్టైల్ ప్రసంగాలు .. హిందూ ఓట్లను ఏకం చేస్తుందన్న అభిప్రాయం వినిపిస్తోంది. మరో వైపు బోగస్ ఓట్ల అంశం కూడా తెరపైకి వచ్చారు.

హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో ఆరు లక్షల బోగస్ ఓట్లు ఉంటాయన్న ఆరోపణలు వస్తున్నాయి. ఈ సారి బోగస్ ఓట్లు వేయకుండా కట్టడి చేస్తే.. మజ్లిస్ కు ఇబ్బంది అయ్యే అవకాశం ఉందని చెబుతున్నారు. అదే సమయంలో ఓటింగ్ కూడా చాలా తక్కువగా నమోదవుతుంది. అసెంబ్లీ ఎన్నికల్లో పలు నియోజకవర్గాల్లో హిందూ ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకునేందుకు పెద్దగా బయటకు రారు. కానీ వారందరూ వచ్చి ఓటు హక్కు వినియోగించుకునేలా మాధవీలత ప్రయత్నం చేస్తున్నారు. ప్రధాని మోదీ కూడా మాధవీలతను ఇటీవల ఓ కార్యక్రమంలో మాట్లాడినందుకు అభినందించారు. ప్రత్యేక గుర్తింపు తెచ్చుకోవడంతో ఈ సారి ఓవైసీకి గట్టి పోటీ ఉంటుందని అనుకుంటున్న సమయంలో అక్బరుద్దీన్ వివాదాస్పద వ్యాఖ్యలతో రాజకీయం ప్రారంభించారు.

# భట్టికి మొండిచేయి?



విశాలభారతి,స్టేట్ బ్యూరో:

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు మొండిచేయి తప్పేలా లేదు. తన భార్య నందినికి ఖమ్మం టికెట్ ఇప్పించుకొనేందుకు భట్టి విశ్వప్రయత్నం చేశారు. అనేక సందర్భాల్లో తన మనసులోని మాటను అధిష్ఠానం చెవిలో వేశారు. తాను ముఖ్యమంత్రి రేసులో ఉన్నా.. డిప్యూటీ సీఎం పదవితోనే సరిపెట్టుకున్నాను కనక తన సతీమణికి టికెట్ ఇవ్వాలని హై కమాండ్ వద్ద మొరపెట్టుకున్నారు. తొలుత హైకమాండ్ కూడా అంగీకరించినట్టే కనిపించింది. కానీ చివరి నిమిషంలో పొంగులేటి తన పంతం నెగ్గించుకున్నట్టు తెలుస్తోంది. ఇక ముఖ్యమంత్రి రేవంత్ సపోర్ట్ కూడా పొంగులేటికే ఉందట.. అందుకే ఆయన లైన్ క్లియర్ అయ్యిందని తెలుస్తోంది.

## అనేక మంది పోటీ..

ఖమ్మం సీటు కోసం రకరకాల పేర్లు వినిపించాయి. తెలివిగా రేణుకా చౌదరిని రాజ్యసభకు పంపించి పోటీ నుంచి తప్పించారు. ఆ తర్వాత పొంగులేటి, భట్టి, తుమ్మల పోటీ పడ్డారు. తుమ్మల కూడా తన కుమారుడికి టికెట్ ఇవ్వాలని అడిగారు. కమ్మ కార్డు వాడారు. అయితే కొంత కాలం తర్వాత తుమ్మల తప్పుకున్నారు. పొంగులేటి, భట్టి మధ్య తీవ్ర పోటీ నెలకొన్నది. ఎవరికి టికెట్ ఇవ్వాలో అర్థం కాక అధిష్ఠానం తలపట్టుకున్నది. చివరకు పొంగులేటి వైపే మొగ్గు చూపినట్టు తెలుస్తోంది. ఇప్పటికే రాహుల్ గాంధీ సైతం పొంగులేటి సోదరుడికి టికెట్ ఇచ్చేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారట. ఆర్థికంగా బలంగా ఉండటం.. తెలంగాణ వ్యాప్తంగా తనకంటూ ఓ వర్గం ఉండటం పొంగులేటికి కలిసి వచ్చింది. మరి తుమ్మల తన అసంతృప్తిని వెళ్లగక్కుతరా? పొంగులేటికి సపోర్ట్ చేస్తారా? అన్నది వేచి చూడాలి.

# సూర్జేవాలాపై కేంద్ర ఎన్నికల సంఘం చర్యలు

- బీజేపీ ఎంపీ హేమమాలినిని కించపరిచారని చర్య
- ఏప్రిల్ 16న నుంచి 48 గంటల పాటు ప్రచారం చేయకుండా నిషేధం.

విశాలభారతి,నేషనల్ బ్యూరో:

బీజేపీ ఎంపీ హేమమాలినిని కించపరిచేలా వ్యాఖ్యలు చేశారన్న ఆరోపణలపై కాంగ్రెస్ నేత రణ్‌దీప్ సూర్జేవాలాపై కేంద్ర ఎన్నికల సంఘం చర్యలు తీసుకుంది. ఏప్రిల్ 16న సాయంత్రం 6 గంటల నుంచి 48 గంటల పాటు ప్రచారం చేయకుండా నిషేధం విధించింది. ఈ లోక్‌సభ ఎన్నికల ప్రక్రియలో ఈసీ విధించిన మొదటి ప్రచార నిషేధం ఇదే కావడం గమనార్హం. హేమమాలినిపై అమర్యాదకరమైన, అసభ్యకరమైన వ్యాఖ్యలు చేశారన్న ఆరోపణలపై సుర్జేవాలాకు ఎన్నికల సంఘం గత మంగళవారం షోకాజ్ నోటీసు జారీ చేసింది. దీనికి బదులిస్తూ సూర్జేవాలా సమర్పించిన ప్రత్యుత్తరాన్ని నిశితంగా పరిశీలించిన ఈసీ, ఆయనపై క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని నిర్ణయించింది. "హేమమాలినిపై సూర్జేవాలా అత్యంత అసభ్యకర, అనాగరిక వ్యాఖ్యలు చేశారు. అలాంటి మాటలు ఎన్నికల కోడ్‌కు వ్యతిరేకం" అని ఈసీ స్పష్టం చేసింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 324 ప్రకారం సూర్జేవాలా 48గంటల పాటు



ఎన్నికల ప్రచారం చేయకుండా నిషేధం విధిస్తూ ఆదేశాలు జారీ చేసింది. నిషేధం అమల్లో ఉండే కాల వ్యవధిలో బహిరంగ సభలు, ర్యాలీలు, రోడ్ షోలు, ఇంటర్వ్యూలు, మీడియా వేదికల్లో సూర్జేవాలా ప్రసంగాలు చేయకూడదని ఈసీ స్పష్టం చేసింది.



## కంటోన్మెంట్ బీజేపీ అభ్యర్థిగా డాక్టర్ టీఎన్ వంశీ తిలక్

**విశాల భారతి,కంటోన్మెంట్ సికింద్రాబాద్ :**కంటోన్మెంట్ ఉపఎన్నికకు బీజేపీ అభ్యర్థిగా టీఎన్ వంశ తిలక్ పేరును కేంద్ర పార్టీ పెద్దలు ఖరారు చేశారు. దేశ వ్యాప్తంగా ఉప ఎన్నికలకు ఆయా నయోజిక వర్గాలకు అభ్యర్థులను ప్రకటించారు. తెలంగాణ రాష్ట్రంలో త్వరలో జరగబోయే ఉపఎన్నికకు సంబంధించిన అభ్యర్థి పేరును విడుదల చేసింది. ఎంబీబీఎస్ పూర్తి చేసి వైద్యుడిగా స్థిరపడ్డ వంశ తిలక్ పేరును ఖారారు చేశారు. కాగా తెలంగాణ రాష్ట్ర మొదటి డిప్యూటీ స్పీకర్ టీఎన్ సదాలక్ష్మి కుమారుడు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నిజామాబాద్ జిల్లాలోని ఎల్లారెడ్డి ఎమ్మెల్యేగా సదాలక్ష్మి సేవలందించారు. ఆమె కాంగ్రెస్ డెమోక్రసీ (బాబు జగ్జీవన్ రాం) పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా సేవలందించారు. ఉమ్మడి రాష్ట్రంలో మంత్రిగా కూడా పనిచేశారు. వంశ తిలక్ తండ్రి టీవీ నారాయణ స్వాతంత్ర్య సమర యోధుడు. పద్మశ్రీ అవార్డు గ్రహీత. ఏపీపీఎస్సీ సభ్యుడిగానూ సేవలందించారు. ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యుడిగా కూడా పనిచేశారు. వంశ తిలక్ ఎంబీబీఎస్ పూర్తి చేశారు. ప్రస్తుతం వైద్యుడిగా సేవలందిస్తున్నారు. రాజకీయ నేపథ్యం ఉన్న కుటుంబం నుంచి వచ్చిన ఆయన ఈ ఎన్నికల్లో తన రాజకీయ భవిష్యత్తును పరీక్షించుకుంటున్నారు. సాధారణ ఎన్నికల్లో బీజేపీ నుంచి పోటీ చేసిన శ్రీ గణేష్ బీజేపీని వీడి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు.దీనితో కంటోన్మెంట్ లో బలమైన నేత కోసం బీజేపీ తీవ్ర కసరత్తులు చేసింది. ముగ్గురు పేర్లతో కూడిన లిస్ట్ ను అధిష్టానానికి పంపగా వంశ తిలక్ పేరును ఫైనల్ చేసింది. గత అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ తరుపున గెలిచిన దివంగత మాజీ ఎమ్మెల్యే సాయన్న కుమార్తె లాస్య నందిన కారు ప్రమాదంలో మృతి చెందారు. దీంతో సికింద్రాబాద్ కంటోన్మెంట్ అసెంబ్లీ నియోజకవర్గానికి ఉప ఎన్నిక అనివార్యం అయ్యింది. శ్రీరామ నవమికి ఒక్కరోజు ముందుగానే తమ పార్టీ అభ్యర్థిని ప్రకటించడం తో స్థానిక నేతల్లో ఆనందం సందడి మొదలైంది. కేంద్రం లో మోడీ హవా సాగుతోందని, ఈ ఉపఎన్నికలో గెలిచి మోదీకి బహుకరిస్తామని బీజేపీ నేతలు ధీమా వ్యక్తం చేశారు.ఈకార్యక్రమంలో బోర్డు మాజీ ప్రెసిడెంట్ భానుక మల్లికార్జున్, బీఎన్ శ్రీనివాస్ పాల్గొన్నారు.




## జాంభవ వారసులకు రిజర్వు స్థానాల టిక్కెట్ ఇవ్వాలి

- **భీమ్ దళ్ వ్యవస్థాపక అధ్యక్షులు తీగుల్ల శివ స్పష్టం**

**విశాలభారతి, సికింద్రాబాద్ కంటోన్మెంట్:**
జాంభవ వారసులకు రిజర్వు స్థానాల టిక్కెట్ ఇవ్వాలని భీమ్ దళ్ వ్యవస్థాపక అధ్యక్షులు తీగుల్ల శివ స్పష్టం చేశారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజిక వర్గంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ అసెంబ్లీ ఎస్సీ రిజర్వుడ్ స్థానం అందులో మతం మారిన వారికి పోటీ చేసేందుకు టిక్కెట్ ఇవ్వొద్దని భారతీయ జనతా పార్టీని డిమాండ్ చేశారు.1950 రాష్ట్రపతి ఉత్తర్వుల ప్రకారం హిందువుల్లో అంటరానితనానికి గురైన వారే షెడ్యుల్డు కులాలుగా పరిగణింపబడతారని,జీఓఎంఎస్ నెంబరు 1793 ప్రకారం ఎస్సీలు క్రైస్తవం గానీ, ఇస్లాం గానీ, మతం స్వీకరిస్తే వారు బీసీసీ వర్గంగా గుర్తింపబడుతారని పేర్కొన్నారు. 40 సంవత్సరాల నుంచి సికింద్రాబాద్ కంటోన్మెంట్ టికెట్ మాలలకు మాత్రమే కేటాయిస్తున్నారు,కానీ మాదిగ జనాభా అధిక సంఖ్యోలో ఉన్నప్పటికీ వారికి రాజ్యాధికారం దక్కడం లేదని వివరించారు. ఉప ఎన్నికల్లో మాదిగ బిడ్డలకు బీఫారం కెటాయించి టిక్కెట్ కెటాయించి న్యాయం చేస్తారని విజ్ఞప్తి చేశారు. మాదిగలు అని చెప్పుకుని ఇతర మతంలోకి మారిన వారికి టిక్కెట్ కెటాయిస్తే మాత్రం న్యాయ పోరాటం చేస్తామని హెచ్చరించారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని అపహాస్యం చేసేలా వ్యవహరిస్తే మాత్రం తగిన గుణపాఠం తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో సిటీ అధ్యక్షుడు తండగొంత వెంకటేష్ పాల్గొన్నారు

## రాందేవ్ వారం రోజుల్లో బహిరంగ క్షమాపణ చెప్పాలి

### సుప్రీం కోర్టు

**విశాలభారతి,నేషనల్ బ్యూరో:**



పతంజలి ఆయుర్వేద సంస్థ వ్యవస్థాపకులు రాందేవ్ బాబా, ఎండీ ఆచార్య బాలకృష్ణకు మరోసారి సుప్రీం కోర్టులో షాక్ తగిలింది. న్యాయస్థానం ఆదేశాలను అర్థం చేసుకోలేనంత అమాయకులేం కాదని ఆగ్రహం వ్యక్తం చేసింది. వారం రోజుల్లోగా బహిరంగ క్షమాపణ చెప్పాలని ఆదేశించింది. ప్రజలను తప్పుదారి పట్టించే ప్రకటనల కేసులో పతంజలి ఆయుర్వేద సంస్థ వ్యవస్థాపకులు రాందేవ్ బాబా, ఎండీ ఆచార్య బాలకృష్ణపై సుప్రీంకోర్టు మరోసారి సీరియస్ అయింది. మీరు గత ఉత్తర్వుల్లో న్యాయస్థానం ఏం చెప్పిందో తెలుసుకోలేనంత అమాయకులు కాదని మండిపడింది. ఈ వ్యవహారంలో తమ తప్పును అంగీకరిస్తూ వారం రోజుల్లోగా బహిరంగ క్షమాపణ చెప్పాలని ఆదేశాలు జారీ చేసింది. ఈ కేసులో తదుపరి విచారణను 23వ తేదీకి వాయిదా వేసింది. తప్పుదోవ పట్టించే ప్రకటనలకు సంబంధించిన కోర్టు ధిక్కరణ కేసులో జస్టిస్ హిమా కోహ్లీ, జస్టిస్ అహసనుద్దీన్ అమానుల్లా నేతృత్వంలోని ధర్మాసనం మంగళవారం విచారణ చేపట్టింది. కోర్టు ఆదేశాల మేరకు నేటి విచారణకు కూడా రాందేవ్ బాబా, బాలకృష్ణ వ్యక్తిగతంగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వీరిద్దరూ న్యాయస్థానంలో మరోసారి బేషరతుగా క్షమాపణలు తెలియజేశారు. "ఆ సమయంలో మేము చేసింది తప్పిదమే. భవిష్యత్తులో ఇలా జరగకుండా జాగ్రత్తగా ఉంటాం. కోర్టు ఆదేశాలను అగౌరవపర్చాలన్నది మా ఉద్దేశం కాదు" అని అత్యున్నత ధర్మాసనానికి రాందేవ్ బాబా, బాలకృష్ణ తెలిపారు.

అయితే రాందేవ్ బాబా, ఆచార్య బాలకృష్ణ వివరణపై ధర్మాసనం అసహనం వ్యక్తం చేసింది. "గత ఉత్తర్వుల్లో కోర్టు ఏం చెప్పిందో తెలియనంత అమాయకులేం కాదు మీరు. నయం చేయలేని వ్యాధులపై ప్రకటనలు ఇవ్వకూడదు అని మీకు తెలియదా? మీది బాధ్యతారాహిత్యం. మీరు చేసేది మంచి పనే. అయినా అలోపతీని తగ్గించి చూపించకూడదు. మీరు చెప్పిన క్షమాపణలను పరిశీలిస్తాం. అయితే ఇప్పుడే మిమ్మల్ని వదిలిపెట్టేట్లు కాదు. వారం రోజుల్లోగా దీనిపై బహిరంగ క్షమాపణలు చెబుతూ ప్రకటనలు ఇవ్వండి" అని కోర్టు ఆదేశాలు జారీ చేసింది.

పతంజలి అలోపతి వైద్యవిధానాల గురించి తప్పుదోవ పట్టించేలా మీడియా ప్రకటనలు చేసిందని గతేడాది నవంబర్‌లో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎమ్ఏ) పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై విచారణ జరిపిన న్యాయస్థానం అప్పుడే ఆ సంస్థను మందలించింది. మళ్లీ అలాంటి తప్పుదోవ పట్టించే ప్రకటనలు ఇవ్వకూడదని తేల్చిచెప్పింది. అయితే, ఆ హామీని ఉల్లంఘించడంపై ఫిబ్రవరిలో కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. వివరణ ఇవ్వాలంటూ రామ్‌దేవ్ బాబా, బాలకృష్ణకు నోటీసులు జారీ చేసింది. ఆ నోటీసులకు పతంజలి స్పందించకపోవడం వల్ల వారిద్దరు న్యాయస్థానం ఎదుట హాజరుకావాలని ఆదేశించింది. అందులో భాగంగానే స్వయంగా రామ్దేవ్ బాబా, బాలకృష్ణ ఏప్రిల్ 2న హాజరయ్యారు. అప్పుడు కూడా రామ్దేవ్ బాబా క్షమాపణలను అంగీకరించబోమని సుప్రీం కోర్టు స్పష్టం చేసింది.

## మంత్రి కోమటిరెడ్డికి ప్రతిష్ఠాత్మక ఆహ్వానం

- **అమెరికన్ తెలుగు అసోసియేషన్ ద్వివార్షిక మహాసభలకు ఇన్విటేషన్**
- **అట్లాంటాలోని జార్జియా వరల్డ్ కాంగ్రెస్ సెంటర్ లో కార్యక్రమం**
- **ఆహ్వాన లేఖను అందజేసిన ఆట కన్వీనర్ పాశం కిరణ్ రెడ్డి**



**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

అమెరికాలో అత్యంత ప్రతిష్టత్మకంగా నిర్వహించే అమెరికన్ తెలుగు అసోసియేషన్ ద్వివార్షిక మహాసభలకు.. రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖా మాత్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి ఆహ్వానం అందింది. అమెరికాలోని అట్లాంటలోని జార్జియా వరల్డ్ కాంగ్రెస్ సెంటర్‌లో నిర్వహించే ఆటా కన్వెన్షన్, యూత్ కాన్ఫరెన్స్‌లో ముఖ్య అతిథిగా పాల్గొనాల్సిందిగా ఆటా ప్రతినిధులు మంత్రిని కోరారు. ఈ మేరకు ఆట కన్వీనర్ పాశం కిరణ్ రెడ్డి ఆహ్వాన లేఖను మంత్రికి అందించారు.

జూన్ 7 నుంచి 9 వరకు మూడు రోజులపాటు అట్లాంట నగరంలో నిర్వహించే ఈ ఆటా వేడుకల్లో అమెరికాలోని వివిధ రాష్ట్రాల నుంచి వచ్చే భారతీయులు, చిన్నారుల సంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. యువత కోసం జాబ్ ఫెయిర్స్, ఎడ్యూకేషన్ సమ్మిట్స్, హెల్త్ క్యాంప్స్ తో పాటుగా గ్రామీణ ప్రాంతాల్లోని ప్రభుత్వ పాఠశాల్లో.. డిజిటల్ క్లాస్ రూం ల ఏర్పాటు, సానిటేషన్ వంటి మౌళిక వసతులు కల్పించేందుకు భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తారు ఆటా ప్రతినిధులు. ఈమేరకు ఆటా తరుపున చేపడుతున్న కార్యక్రమాలను మంత్రికి వివరించారు ప్రతినిధులు. విశాలమైన అమెరికా దేశంలో ఆటా వేదికగా తెలుగు భాష మాట్లాడేవారందరిని ఒక్కటిగా కలిపి ఉంచడంతోపాటు, తెలుగు భాషను, సంస్కృతిని పెంపొందిస్తున్నామని మంత్రికి లేఖలో వివరించారు.

తెలంగాణలో రోడ్లు, భవనాల నిర్మాణంలో వేగంగా నిర్ణయాలు తీసుకుంటూ రాష్ట్రంలో మౌళిక వసతుల కల్పనలో అవిశ్రాంతంగా శ్రమించడంతోపాటుగా.. సినిమా పరిశ్రమ అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తున్న మీరు కుటుంబ సమేతంగా ఆటా సమావేశాలకు హాజరుకావాలని కోరారు. అది తెలుగువారందరికి మంచి సందేశం ఇస్తుందని మంత్రికి ఆట ప్రతినిధులు తెలిపారు.

## జగన్‌పై రాయిదాడి కేసులో పురోగతి

- **పోలీసుల అదుపులో సతీష్ అనే యువకుడు**
- **దాడి వెనుక ఉన్న కారణాలపై ప్రశ్నిస్తున్న పోలీసులు**



**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

సీఎం జగన్‌పై రాయిదాడి కేసు దర్యాప్తులో పోలీసులు పురోగతి సాధించారు పోలీసులు. సతీష్ అనే యువకుడు జగన్‌పై రాయి విసిరినట్లు గుర్తించారు. సతీష్ అజిత్‌సింగ్ నగర్ వడ్డె రకాలనీకి చెందిన యువకుడి అని తేల్చారు. సతీష్‌తో పాటు అతనితో ఉన్న ఆకాష్, దుర్గారావు, చిన్న, సంతోష్‌లను అదుపులోకి తీసుకున్నారు. దాడి వెనుక ఉన్న కారణాలపై యువకులను ప్రశ్నిస్తున్నారు పోలీసులు . ఫుట్‌పాత్ కోసం వేసే టైల్ రాయితో దాడి చేసినట్లు గుర్తించారు. రాయిని జేబులో వేసుకొని వచ్చి దాడి చేశాడని పోలీసులు చెబుతున్నారు. అకస్మాత్తుగా జగన్‌పై సతీష్ డాడి చేశాడని పోలీసులు అంటున్నారు. గతంలో అతనిపై ఏమైనా కేసులు ఉన్నాయా.. అని పోలీసులు ఆరా తీస్తున్నారు. నిందితుడు ఏ పార్టీకి చెందిన వాడు .? నవరత్నాలు + వైసిపి పథకాలలో ఇతను లబ్ధిదారుడా కాదా అని చెక్ చేస్తున్నారు. జగన్ పై దాడి వెనుక ఉన్న అంతర్యం ఏమిటి..? అతనిని ప్రేరేపించడానికి వెనుక ఎవరున్నారా అన్న వివరాలు సేకరిస్తున్నారు పోలీసులు. నిందితుడు సతీష్ కుమార్ బ్యాంక్ అకౌంట్స్ , ఫోన్ కాల్ డేటా.. కూడా సేకరిస్తున్నారు. విజయవాడలో ఎన్నికల ప్రచారంలో నిర్వహిస్తుండగా.. జగన్ పై శనివారం ఊహించని సంఘటన చోటుచేసుకుంది. బస్సుయాత్రలో వస్తున్న జగన్‌ని చూసేందుకు భారీగా జనం ఎగబడ్డారు. ఈ రద్దీలో గుర్తు తెలియని ఆగంతకులు జగన్ వాహనం వైపు రాళ్లు విసిరారు. అయితే ఆ రాయి కాస్త జగన్ నదుటిపైన ఎడమ కంటికి తగిలి గాయమైంది. ఆయనకు రక్తస్త్రావం కావడంతో వెంటనే వైద్యులు అప్రమత్తమై ప్రాథమిక చికిత్స చేశారు. దాడి జరిగిన సమయంలో బస్సుపై మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ కూడా ఉన్నారు. ఆయనకు కూడా గాయమైంది

## కంటోన్మెంట్ బీఆర్ఎస్ కంచుకోట



**విశాలభారతి, కంటోన్మెంట్ సికింద్రాబాద్:**కంటోన్మెంట్ నియోజికవర్గంలో దివంగత నేత సాయన్న లేనిలోటు స్పష్టంగా కనిపిస్తుంది. 30ఏళ్లుగా ప్రజా జీవితానికి అంకితమయ్యారని పలువురు నేతలు కొనియాడారు. ఉపఎన్నిక సందర్భంగా సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజికవర్గంలో ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశం ఏర్పాటు చేయగా పరువులు నేతలు పాల్గొన్నారు. కంటోన్మెంట్ సమస్యలను ప్రస్తావించే సత్తా ఉన్న పార్టీ బీఆర్ఎస్సేనన్నారు. గులాబీ పార్టీతోనే కంటోన్మెంట్ అభివృద్ధి సాధ్యమని స్పష్టం చేశారు.. ఇతర పార్టీల నేతల తాటాకు చప్పుళ్లకు భయపడేది లేదని తేల్చిచెప్పారు. ఈనెల 19న నివేదిత నామినేషన్ కార్యక్రమం ఉంటుందని.. 20 నుంచి అన్ని వార్డుల్లోనూ పాదయాత్రలు మొదలవుతాయన్నారు. సాయన్న, లాస్యనందిత లాగే.. నివేదితను కూడా భారీ మెజార్టీతో గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు.స్థానిక నియోజికవర్గ ప్రజలు నివేదితకు అండగా నిలువాలనిమాజీ మంత్రి తలసాని విజ్ఞప్తి చేశారు. మల్కాజిగిరి ఎపీ అభ్యర్థిగా బీఆర్ఎస్ నుంచి భరిలో నిలిచిన రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించాలని కోరారు. నివేదితను ఏకగ్రీవం చేయాలి.మాజీ మంత్రి మల్లారెడ్డి కంటోన్మెంట్ లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నివేదిత ఏకగ్రీవానికి ఇతర పార్టీలు సహకరించాలని మాజీ మంత్రి మల్లారెడ్డి కోరారు. ప్రజలంతా ఆడబిడ్డను భారీ మెజార్టీతో ఆశీర్వదించాలన్నారు. కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థులకు ఓటేస్తే ఎలాంటి లాభం లేదన్నారు. బీఆర్ఎస్ కు ఓటేస్తేనే కంటోన్మెంట్ అభివృద్ధి కొనసాగుతుందన్నారని స్పష్టం చేశారు. స్థానిక ప్రజల సమస్యలను పరిష్కారం చేయడంలో బీఆర్ఎస్, మాజీ సీఎం కేసీఆర్, కేటీఆర్ పనిచేశారో గుర్తు చేశారు. . అన్నివర్గాల అభివృద్ధిని కాంక్షించే బీఆర్ఎస్ ను గెలిపించాలని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కోరారు. కంటోన్మెంట్ లో సొంతిల్లు కూడా లేకుండా అతి సాధారణ జీవితం గడుపుతున్న సాయన్న కుటుంబానికి అందరూ అండగా నిలవాలని కోరారు. కంటోన్మెంట్ తో పాటు మల్కాజ్ గిరి ఎంపీ స్థానంలోనూ గులాబీజెండాను రెపరెపలాడించాలని కంటోన్మెంట్ ఎన్నికల బీఆర్ఎస్ ఇంఛార్జ్ రావుల శ్రీధర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

**కన్నీరు పెట్టిన నివేదిత.. ఓదార్చిన బీఆర్ఎస్ నేతలు..**
సమావేశంలో నివేదిత కన్నీటి పర్యంతమయ్యారు. తన తండ్రి, దివంగత ఎమ్మెల్యే సాయన్న, తనకు అతిపెద్ద బీఆర్ఎస్ కుటుంబాన్ని ఇచ్చి వెళ్లారని చెప్పారు. ఈ సందర్భంగా సాయన్న, లాస్యను తలుచుకుని కన్నీళ్లు పెట్టుకున్నారు. గులాబీశ్రేణులంతా నివేదితను ఓదార్చారు. సాయన్న కుటుంబానికి తామంతా అండగా ఉంటామని హామీ ఇచ్చారు..ఈ సమావేశంలో మాజీమంత్రులు తలసాని శ్రీనివాస్ యాదవ్, మల్లారెడ్డి, కంటోన్మెంట్ ఎన్నికల బీఆర్ఎస్ ఇంఛార్జ్ రావుల శ్రీధర్ రెడ్డి, బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి నివేదిత సాయన్నతో పాటు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జక్కుల మహేశ్వర్ రెడ్డి, బోర్డు మాజీ సభ్యులు అనితా ప్రభాకర్, నళిని కిరణ్, పాండు యాదవ్, లోకనాథ్, మాజీ కార్పొరేటర్ ఆకుల రూప హరి, మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ టీఎన్ శ్రీనివాస్, సీనియర్ నాయకులు ఆకుల హరి, నర్సింహ యాదవ్, వేణుగోపాల్ రెడ్డి, పలువార్డుల అధ్యక్షులు, సీనియర్ నాయకులు, యువ నాయకులు, కార్యకర్తలు, మహిళా నేతలు, ఉద్యమకారులు, సాయన్న అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చారు.






## 18 నుండి 20 వరకు టెక్నోస్మానియా

- **విజయవంతంకై విద్యార్థుల బైక్ ర్యాలీ ఫ్లాష్ మాబ్ లు**
- **అలరించనున్న సాంస్కృతిక కార్యక్రమాలు**
- **ప్రొపెసర్స్ సలహాలు సూచనలు**

**సికింద్రాబాద్, విశాలభారతి:**
ఓయూ టెక్నాలజీ కళాశాల ఆధ్వర్యలో విద్యార్థుల ఆధ్వర్యంలో ఈ నెల 18 నుండి 20 వరకు నిర్వహించనున్న జాతీయ స్థాయి టెక్నో కల్చరల్ ఫెస్ట్ టెక్నోస్మానియ2024 సందర్భంగా సన్నాహక కార్యక్రమంగా విజయవంతంకై బైక్ ర్యాలీ ని కన్వీనర్ ప్రో. ఎస్.శ్రీను నాయక్ ఆధ్వర్యలో చేశారు. అంతకుముందు వారు ఏర్పాటు చేసిన బ్రోచర్స్ విడుదల కార్యక్రమంలో మాట్లాడారు. మంగళవారం రాత్రి సాయంత్రం ఇసిఐయల్ ఏఎంఆర్ ప్లానెట్ లో విద్యార్థులు సాయంత్రం ఫ్లాష్ మ్యాబ్ నిర్వహించారు.
కళాశాల ప్రిన్సిపాల్ ప్రో. చింత సాయిలు ఈ కార్యక్రమలను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు అందరూ ఈ కార్యక్రమములో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. కన్వీనర్ ఆచార్య ఎస్. శ్రీను నాయక్ మాట్లాడుతూ నేటి ఉదయం ఉస్మానియా విశ్వవిద్యాలయం ఎన్. సి. సి. గేట్ నుండి టెక్నాలజీ కళాశాల వరకు ప్రతి నీటి చుక్కను కాపాడుదాం అనే నినాదం తో 3కె , రన్ ను నిర్వహిస్తామన్నారు. టెక్నోస్మానియ 2024 లో డిపార్ట్మెంట్ ఆఫ్ కెమికల్ ఇంజినీరింగ్ ఆధ్వర్యంలో కేటాలసిస్, డిపార్ట్మెంట్ ఆఫ్ ఫుడ్ టెక్నాలజీ ఆధ్వర్యంలో ఫుడ్ సినిర్జిసం, డిపార్ట్మెంట్ ఆఫ్ టెక్స్టైల్ టెక్నాలజీ ఆధ్వర్యంలో టెక్స్ క్రోమ, డిపార్ట్మెంట్ ఆఫ్ ఫార్మసీ ఆధ్వర్యంలో టెక్నో ఫార్మా, హోటల్ మేనేజ్మెంట్ ఆధ్వర్యంలో టెక్నో హాస్పిటాలిటీ కార్యక్రమాలు నిర్వహిస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో దేశ వ్యాప్తంగా ఉన్న విద్యార్థులు, అధ్యాపకులు, శాస్త్రవేత్తలు, పారిశ్రామిక వేత్తలు తమ తమ విభాగాలలో పరిశోధన పత్రాలు సమర్పించనున్నట్టు చెప్పారు.అంతరంగ్ లో భాగంగా అనేక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు.ఈ కార్యక్రమనికి ఎంతో మంది ప్రముఖులు విచ్చేసి టెక్నికల్ లెక్చర్స్ ఇవ్వనున్నట్లు ప్రో.శ్రీను నాయక్ పేర్కొన్నారు.
విద్యార్థులు ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమములో పాల్గొని దీనిని విజయవంతం చేయాలి అన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ప్రో. వి.రమేష్ కుమార్, ప్రో. వి.వి.బసవరావు,ప్రో. జి.ప్రభాకర్ రెడ్డి, ప్రో. బి. రాజం , ఫ్యాకల్టీ కో ఆర్డినేటర్స్ డా. ఏ. పరశురాములు, డా. బి. పరమేశ్వర్లు, డా. సాదం ఐలయ్య, డా. వి. భాస్కర్, డా. కె. శ్రీనివాసులు, డా. ఎస్. అనిత,స్టూడెంట్ కో ఆర్డినేటర్లు శ్యామ్ సుందర్, మాధవి, ఆకాష్, పి. అఖిల, ముకేష్, జె. సాహిత్య, ఎం. సూరి దుర్గ, ఎం. అరవింద్ , కళాశాల,అధ్యాపకులు ,విద్యార్థులు, ఉద్యోగులు పాల్గొన్నారు.



## మందుబాబులకు షాక్

### వైన్స్ షాపులు బంద్
### సీపీ ఆదేశాలు జారీ

**విశాలభారతి, హైదరాబాద్:**

మందుబాబులకు ప్రభుత్వం చేదు వార్త చెప్పింది. శ్రీరామనవమి సందర్భంగా ఏప్రిల్ 17వ తేదీన హైదరాబాద్‌లో వైన్స్ షాపులు బంద్ చేయాలని హైదరాబాద్ సీపీ ఆదేశాలు జారీ చేశారు. అత్యంత భక్తిభావంతో వాడవాడలా రామనామ స్మరణతో శ్రీరామనవమి వేడుకలు జరగనున్న నేపథ్యంలో.. నేడు మద్యం దుకాణాలు బంద్ చేయనున్నారు. నేడు ఉదయం 6 గంటల నుంచి, 18వ తేదీ ఉదయం 6 గంటల వరకు మద్యం దుకాణాలతో పాటు కల్లు దుకాణాలు, బార్లు బంద్ చేయాలని హైదరాబాద్ సీపీ శ్రీనివాస్ రెడ్డి ఆదేశించారు. శ్రీరామనవమి పండుగ సందర్భంగా.. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా వైన్ షాపులు మూసివేస్తున్నట్లు సీపీ వెల్లడించారు. ఎవరైనా నిబంధనలకు విరుద్ధంగా మద్యం దుకాణాలు తెలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సీపీ హెచ్చరించారు. దీంతో.. రేపు అంతా మద్యం దుకాణాలు బంద్ ఉంటాయని తెలుసుకున్న మద్యం ప్రియులు.. దగ్గర్లో ఉన్న మద్యం దుకాణాలకు పరుగులు పెడుతున్నారు.ఎండను కూడా లెక్కచేయకుండా వైన్ షాపుల ముందు క్యూ కడుతున్నారు.



# దేశ నిర్మాణంలో మోదీ పాత్ర కీలకమైంది

■ బిజెపి పట్టణ అధ్యక్షుడు బచ్చు రాము

**వనపర్తి విశాల భారతి::** దేశ పున: నిర్మాణంలో ప్రపంచ దేశాలకు విశ్వ గురువుగా పిలవబడుతున్న నరేంద్ర మోడీ మరోసారి ప్రధాని కాబోతున్నాడని బిజెపి పట్టణ అధ్యక్షుడు బచ్చు రాము అన్నారు. మంగళవారం భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో బిజెపి కార్యకర్తల విస్తృత సమావేశాన్ని బిజెపి పట్టణ అధ్యక్షుడు బచ్చు రాము అధ్యక్షతన సమావేశ నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యకర్తల ఉద్దేశించే ఆయన మాట్లాడుతూ... బడుగు బలహీన వర్గాల కోసం విద్యనే ప్రధాన ఎజెండగా విశ్వవిద్యాలయాల ఏర్పాటు, టెర్రరిజం లేకుండా శాంతి భద్రత, 500 ఏళ్ల చరిత్ర గల అయోధ్య రామ మందిరాన్ని నిర్మించి ప్రపంచ దేశాలకు కీర్తి ప్రతిష్టలు అందించిన గొప్ప దేశం భారతదేశం అని కొనియాడారు. రైతుల కోసం సంవత్సరానికి 6000 రూపాయలు, ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి దేశ అభివృద్ధిని ముందుకు నడిపిన మహా నాయకుడు నరేంద్ర మోడీ అని అన్నారు. పార్లమెంటు అభ్యర్థి పోతుగంటి భరత్ ప్రసాద్ ను అఖండ మెజార్టీతో గెలిపించి మోడీకి రిటర్న్ గిఫ్ట్ ఇవ్వాలని, కార్యకర్తలను, యువతను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సమావేశంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు కుమారస్వామి, సుమిత్రమ్మ, కొమ్ము సామెల్, రాజశేఖర్ గౌడ్, విజయ్ కుమార్, కల్పన, పద్మమ్మ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నల్ల మట్టి నయా దందా

■ నిబంధనలకు విరుద్ధంగా రవాణా
■ చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న అధికారులు



**ఆర్మూర్, విశాల భారతి** నిజామాబాద్ జిల్లా నందిపేట్ మండలంలోని గోదావరి పరివాహక ప్రాంతంలో నల్ల మట్టిని రవాణా చేస్తూ వ్యాపారులు సొమ్ము చేసుకుంటున్నారు. జూన్ లో పసుపు సాగు చేసేందుకు ఇప్పటి నుండే రైతులు భూమిని సిద్ధం చేస్తున్నారు. వ్యాపారులు నిబంధనలకు విరుద్ధంగా పెద్ద పెద్ద టారాసులలో నల్ల మట్టి (గంగా మట్టి)ని ఇతర మండలలకు తరలిస్తున్నారు. అధిక మొత్తంలో టరాసులో నింపడంతో పెళ్ళలు ప్రధాన రోడ్డుపై పడడంతో ప్రయాణికులు ఇబ్బందులకు గురవుతున్నారు . రైతులు నల్ల మట్టిని ట్రాక్టర్ సహాయంతో తీసుకుపోతే బాగుంటుందని మండల ప్రజలు అనుకుంటున్నారు.

**నందిపేట్ వెళ్లాలంటే నరకం చూడాల్సింది:**
నందిపేట్ మండల కేంద్రానికి ప్రజలు తమ సొంత పనులపై వెళ్లేందుకు జంకుతున్నారు. పెద్ద వాహనాలను నుండి వచ్చే దుమ్ము, మట్టి పెళ్ళాలు ఎక్కడ పడుతాయి అని భయం తో వాహన దారులు ప్రయాణిస్తున్నారు. సోమవారం వెల్మల్ బైపాస్ వద్దనల్ల మట్టి టిప్పర్ , కారు ఢీకొన్నాయి. పెద్ద వాహనాలకు రోడ్లు కుంగిపోతున్నాయని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు

**పట్టించుకోని అధికారులు:**
నల్ల మట్టి తరలింపు తమ పరిధిలో కాదని అధికారులు పొంతన లేని సమాధానం చెబుతున్నారు. విశాల భారతి రిపోర్టర్ ఆర్ అండ్ బి ఎ ఈ ని చరవాణిలో సంప్రదించగా తరసుల పై నల్ల మట్టి తరలింపు విషయం ఆర్మూర్ ఆర్టిఏ అడగవలసిందిగా సమాధానం ఇచ్చారు. నల్ల మట్టి తరలింపు వ్యవహారంపై ఆర్టిఏ ఏ విధంగా వ్యవహరిస్తారని వేచి చూడాల్సిందే.



# ఉపాధి హామీ కూలీల హాజరు శాతం పెరగాలి

■ ఎంపీడీవో బాలకృష్ణ

**ధర్పల్లి, విశాల భారతి,:** ధర్పల్లి మండలం కేశరం గ్రామ ప్రజలతో గ్రామ పంచాయతీ ఆవరణలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీవో బాలకృష్ణ మాట్లాడుతూ.... జాతీయ ఉపాధి హామీ కూలీల హాజరు శాతం జిల్లాలోనే తక్కువగా ఉన్నందున గ్రామములో 100 మంది ఉపాధి హామీ కూలీలు పనికి హాజరు అయ్యేట్లు చూడాలని కోరారు.



# పోరాటాల వారధి సిపిఐ (ఎం)

**చిట్యాల విశాలభారతి:** నిరంతరం ప్రజల తరపున నిలబడుతూ హక్కుల కోసం పోరాడే భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం సిపిఐ (ఎం) పార్టీ అభ్యర్థి ఎండి జహంగీర్ ని గెలిపించాలని సిపిఐ(ఎం) పార్టీ చిట్యాల మండల కమిటీ సభ్యులు కత్తుల లింగస్వామి పిలుపునిచ్చారు. మంగళవారం రోజున చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామంలో జహంగీర్ గెలుపు కోసం సిపిఐ (ఎం) పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా మాట్లాడుతూ మహత్తర తెలంగాణ రైతాంగ పోరాట వారసత్వాన్ని పుణికి పుచ్చుకున్న సిపిఐ (ఎం) పార్టీ దేశ రాజకీయాల్లో విశిష్ట స్థానాన్ని సంపాదించిందని పేదలు, కష్టజీవుల తరపున నీతితో, నిజాయితీతో పోరాడుతున్న సిపిఐ (ఎం) పార్టీ అభ్యర్థి ఎండి జహంగీర్ భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎం) పార్టీ గుండ్రాంపల్లి గ్రామ శాఖ కార్యదర్శి కత్తుల యాదయ్య, మాజీ కోఆప్షన్ మెంబర్ ఎండి జహంగీర్, జోగు లక్ష్మయ్య, బుస్సు లింగస్వామి, కత్తుల నరసింహ, నారంరెడ్డి, గణేష్, లింగస్వామి, వెంకటేష్, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.



# బిజెపితోనే దేశ అభివృద్ధి సాధ్యం

■ ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి

**ఆర్మూర్, విశాల భారతి** ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి నేతృత్వంలో ఆర్మూర్ పట్టణంలో మంగళవారం 34వ వార్డ్ లో బీజేపీ పార్లమెంట్ ఎన్నికల నేపధ్యంలో బిజెపి నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి మాట్లాడుతూ మోడి అంటే నిజాయితీ అని ప్రపంచ దేశాల్లో భారత దేశానికి ప్రత్యేక గుర్తింపు తెచ్చిన మోడీకి మళ్ళీ అధికారం ఇవ్వాలని కోరారు. అదేవిధంగా నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ సైతం చెప్పినట్లు పసుపు బోర్డ్ మంజూరు చేయించారని గుర్తు చేశారు. మరోసారి ధర్మపురి అరవింద్ ను ఆశీర్వదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఆసెంబ్లి కన్వీనర్ పలెపూ రాజు, కంచెట్టి గంగాధర్, జివి నర్షిహం రెడ్డి,నుతుల శ్రీనివాస్,ఉదయ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# పాదయాత్ర చేపట్టిన బీబీ పాటిల్

**నారాయణఖేడ్, విశాల భారతి** నారాయణ ఖేడ్ పట్టణంలో జహీరాబాద్ బిజెపి ఎంపీ అభ్యర్థి బీబీ పాటిల్ పాదయాత్ర చేపట్టారు. మంగల్ పేట నుంచి రాజీవ్ గాంధీ చౌరస్తా వరకు ఈ పాదయాత్ర కొనసాగింది. ఈ మేరకు పలు షాపులు, కూరగాయల మార్కెట్ లో ఎంపి బీబీ పాటిల్ ప్రజలను కలిసి ఓటును అభ్యర్థించారు.ఈ సందర్భంగా దేశంలో మోడీ, జహీరాబాద్ లో తాను చేపట్టిన అభివృద్ధి పనులను వివరించారు. ఈ సందర్భంగా బీబీ పాటిల్ మాట్లాడుతూ.. బాజాపా మోడీ తోనే అభివృద్ధి సాధ్యం అని బీబీ పాటిల్ పేర్కొన్నారు. ప్రధాన మంత్రి ఏ గరీబ్ కళ్యాణ్ అన్న యోజన కింద 80 కోట్లకు పైగా భారతీయులకు ఉచిత రేషన్ పంపిణీ చేసిన ఘనత మన మోడీకే దక్కిందని పేర్కొన్నారు. జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేయాలంటే మీ ఆదరణ ఉండాలని, తనకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అంతకు ముందు బీజేపీ కార్యాలయంలో నారాయణ ఖేడ్ ఎస్టీ మహిళా నాయకురాలు మీనాక్షి తో పాటు కడ్పల్ గ్రామ శివాజీ సేన యూత్ సభ్యులు బీబీ పాటిల్ సమక్షంలో బీజేపీ లో చేరారు. ఈ కార్యక్రమంలో అధికార ప్రతినిధి సంగప్ప, మాజీ ఎమ్మెల్యే విజయ పాల్ రెడ్డి, పార్లమెంట్ కన్వీనర్ రవి గౌడ్,ఎస్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు అమర్ సింగ్ పాల్గొన్నారు.



# పిల్లల అమ్మకానికి పాల్పడం నేరం

■ ఇది ప్రోత్సహించినా, ప్రలోభపెట్టినా అలాంటి వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తప్పవు

**సూర్యాపేట, విశాలభారతి:** తల్లికి తెలియకుండా మనమరాల్ని అమ్మాలని ప్రయత్నించిన నల్గొండ జిల్లా తిరుమలగిరి సాగర్ మండలం నాయకుని తండా గ్రామానికి చెందిన పాప తాత మేరావత్ పూల్ సింగ్ తో పాటు కేసుతో సంబంధం ఉన్న మరో 9 మందిపై ఎస్ నమోదు చేశామని, అరెస్ట్ అయిన వారిని రిమాండ్ చేయగా మరి కొందరు పరారీలో ఉన్నారని సూర్యాపేట జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే చెప్పారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రం లోని పోలీస్ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. కేసులో ఏవన్ గా ఉన్న పూల్ సింగ్ తన కూతురు రాజేశ్వర్ కి మొదటి సంతానం ఆడపిల్ల పుట్టగా రెండో సంతానం కూడా ఆడపిల్లలకు జన్మనివ్వడం తో కూతురు రాజేశ్వర్ కి ఆర్థికంగా భారం అవుతుందని కూతురుకు తెలియకుండా ఎలాగైనా మనమరాల్ని అమ్మాలని నిశ్చయించుకున్నాడని ఎస్పీ చెప్పారు. ఎ2 అయిన మేరావత్ దుర్గ, ఏ3 షేక్ సైదమ్మ, ఏ4 మూడవత్ రాజు నాయక్ లతో సంప్రదించి పిల్లల్ని దత్తత చేసుకునే వారి గురించి సమాచారం ఎ 4 రాజు నాయక్, ఏ 5 శివనేని నాగమణి ఇద్దరు కలిసి విజయవాడకు చెందిన ఏ 6, ఏ 7లు గరిక ముక్కు విజయలక్ష్మి, వాడపల్లి అశోక్ కుమార్లు మధ్యవర్తులుగా మూడు లక్షల రూపాయలకు పాపను అమ్మే విధంగా ఒప్పందం చేసుకున్నారని చెప్పారు. ఒప్పందంలో భాగంగా పాపని ఒకసారి చూసి మాట్లాడదామని చెప్పి మునగాల మండలం మొద్దుల చెరువు స్టేజ్ వద్దకు పాపను తీసుకుని రమ్మనగా తల్లి రాజేశ్వరితో పాటు ఈనెల 15న సాయంత్రం 6 గంటలకు మొద్దుల చెరువు స్టేజ్ దగ్గరలో ఉన్న ఖాళీ స్థలంలోకి రావడం జరిగిందని, ఏ 1 ఆయిన పూల్ సింగ్ తన కూతురు రాజేశ్వరి చేతుల నుండి పాపను బలవంతంగా లాక్కొని ఏ 6, ఏ 7 లకు ఇచ్చారని ,ఈ విషయమై తల్లి రాజేశ్వరి ప్రశ్నించగా మీ నాన్న మీ పాపను తమకు మూడు లక్షల రూపాయలకు అమ్మేయడం జరిగిందని చెప్పడంతో అవాక్కైన తల్లి రాజేశ్వరి గట్టిగా కేక లు వేయడంతో చుట్టుపక్కల వాళ్ళు చూసి అక్కడ విషయాన్ని పోలీసులకు తెలిపారని చెప్పారు. వెంటనే పోలీసులు సంఘటన స్థలానికి రాగా వారిని చూసిన నేరస్తులు పారిపోతుండగా పోలీసులు పట్టుకోవడం జరిగిందని, ఈ విషయంలో మునగాల పోలీస్ స్టేషన్ నందు సెక్షన్ 370, ఐపిసి సెక్షన్ 81, జువైనల్ జస్టిస్ యాక్ట్ ప్రకారం 81/2024, కేసు నమోదు చేసి ఎ 1, ఎ 2, ఎ 4, ఎ 7 లను అరెస్టు చేసి నిందితులను కోర్టులో హాజరు పరిచి రిమాండ్ తరలించడం జరిగిందని, మరో నలుగురు నిందితులు పరారిలో ఉన్నారని చెప్పారు. పిల్లల్ని అమ్మడం నేరమని, ఈ రకమైన నేరాలకు పాల్పడినా, ఇది ప్రోత్సహించినా, ప్రలోభ పెట్టినా అలాంటి వారిపై చట్టపైన చర్యలు తప్పవని ఎస్పీ హెచ్చరించారు. ఆడ పిల్లల అభ్యున్నతికి, వారి చదువులకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎస్పీ కోరారు. సమావేశంలో స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ వీర రాఘవులు, మునగాల సిఐ రామకృష్ణారెడ్డి, సిసిఎస్ ఎస్ఐ సాయి ప్రశాంత్ లు పాల్గొన్నారు.




# కాంగ్రెస్ పార్టీలోకి భారీగా వలసలు

**ఆర్మూర్,విశాల భారతి.** ఆర్మూర్ నియోజకవర్గ పరిధిలోని ఆర్మూర్ ఎంపీపీ పస్క నర్సయ్య, ఆర్మూర్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఆలూర్ శ్రీనివాస్ రెడ్డి, పలువురు ఎంపీటీసీలు,మాజీ సర్పంచులు, మండల నాయకులు బిఆర్ఎస్ పార్టీ పదవికి, ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసి మంగళవారం కాంగ్రెస్ లో చేరుతున్నట్లు ప్రకటించారు. ఈ తరుణంలోఎంపీపీ మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని బలపరచి ప్రజాస్వామ్యానికి మద్దతు ఇచ్చేందుకు, బిఆర్ఎస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసి హైదరాబాద్ లో ఆర్మూర్ నియోజకవర్గ ఇంచార్జి వినయ్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నామని వారు తెలిపారు. మండల ఎంపీటీసీ లు, పలువురు సీనియర్ నాయకులు కూడా కాంగ్రెస్ లో చేరుతున్నారని తెలిపారు.

# రేపటి నుంచి నామినేషన్ దాఖలు..




**వనపర్తి విశాల భారతి:** నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేయాలనుకునే అభ్యర్థులు తమ నామినేషన్ పత్రాలను ఏప్రిల్ 18 నోటిఫికేషన్ తేది నుండి దరఖాస్తు చేసుకోవచ్చని వనపర్తి జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నంద లాల్ పవార్ సూచించారు. మంగళవారం ఉదయం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేసి అభ్యర్థుల నోటిఫికేషన్ ప్రక్రియ పై అవగాహన కల్పించారు. ఏప్రిల్ 18న నాగర్ కర్నూలు రిటర్నింగ్ అధికారి ద్వారా ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేయడం జరుగుతుందనీ, వనపర్తి జిల్లా నాగర్ కర్నూలు పార్లమెంటు నియోజకవర్గంలో ఉన్నందున నామినేషన్ లు నాగర్ కర్నూలు జిల్లాలో రిటర్నింగ్ అధికారికి సమర్పించాల్సి ఉంటుందన్నారు. ఏప్రిల్ 25 వరకు నామినేషన్ ప్రక్రియ ఉంటుందని నామినేషన్ వేయదలచిన అభ్యర్థులు నేరుగా రిటర్నింగ్ అధికారికి గాని లేదా ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకునేవారు హార్డ్ కాపీలను రిటర్నింగ్ అధికారికి సమర్పించాల్సి ఉంటుందన్నారు. అఫిడవిట్ నింపేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎన్నికల ప్రచారం నిర్వహించుకునేందుకు అభర్తులందరికి సమాన అవకాశాలు కల్పించడం జరుగుతుందన్నారు. వనపర్తి జిల్లా సహాయ రిటర్నింగ్ అధికారి యం. నగేష్, ఆర్డీవో పద్మావతి, రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# వడదెబ్బ పై అప్రమత్తంగా ఉండాలి

■ అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలి
■ జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు

**సూర్యాపేట, విశాలభారతి:** వాతావరణంలో మార్పుల పట్ల ప్రజలను అప్రమత్తం చేయాలని, ఎండకు తోడు వడగాలులు, ప్రకృతిలో మార్పులు, వర్షం వస్తున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ వెంకట్రావు కోరారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో, అన్ని శాఖల జిల్లా అధికారులతో కలిసి వడదెబ్బ పై సమన్వయ సమీక్ష సమావేశం నిర్వహించారు.

ప్రజలు ఎండ నుంచి రక్షణ కొరకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. ఉష్ణోగ్రత పెరుగుతున్న దృశ్యా అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో అవగాహన కార్యక్రమాలు అందరి మండల అధికారుల సమన్వయంతో చేయాలని తెలిపారు. వడదెబ్బ బారిన పడితే 108కు సమాచారం ఇస్తే సిబ్బంది తక్షణ అక్కడకు చేరుకుంటారని చికిత్స అందిస్తారని, దగ్గరలోని ఆసుపత్రికి తీసుకెళ్తారని తెలిపారు. ప్రతి మండలంలో మెడికల్ ఆఫీసర్, సూపర్వైజర్ ఏ.ఎన్.ఎంలతో కూడిన టీం ఏర్పాటు చేశామని వేసవికాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు వారి ఆధ్వర్యంలో విస్తృతంగా ప్రచారం చేయాలని ఆదేశించారు. ఖద్దరు దుస్తులు ధరించి , బయటకు వెళ్ళినప్పుడు గొడుగు చలవ కళ్లద్దాలు ధరిస్తే మంచిదని ఎండ వేడిమి కి శరీరంలో నీరు ఆవిరి కానందున దాహం వేసినా వేయకున్నా తరచుగా మంచినీళ్లు తీసుకోవడం మంచిదని, పండ్ల రసాలు ఎక్కువగా తీసుకోవాలని, మద్యం కాఫీ టీలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రత్యేకంగా ఐదు పడకలు వడదెబ్బ బారిన పడ్డ వాళ్ల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గ్రామీణ అభివృద్ధి సంస్థ కు సంబంధించిన ఉద్యోగులు వారి శాఖ పరిధిలో, అంగన్వాడి కార్యకర్తలు, ఇతర గ్రామ స్థాయి అధికారులతో కలిసి ప్రత్యేక అవగాహన కల్పించాలని, ప్రజలను ఆ దిశగా అప్రమత్తం చేయాలని తెలిపారు. కార్యక్రమంలో వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కోటచలం, జిల్లా టాస్క్ ఫోర్స్ బృంద సభ్యులు, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ వెంకటరమణ , డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి,డి డబ్ల్యూ వో వెంకటరమణ, ఎయేచ్ఓ ఏ. కుమార స్వామి,డీపీవో కే .సూరేష్ కూమార్ ,డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ నిరంజన్, చంద్రశేఖర్ ఇతర ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఫార్మసిస్ట్ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షునిగా అశోక్



**దేవరుప్పుల, విశాలభారతి:** ఫార్మసిస్ట్ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షునిగా దేవరుప్పుల మండలం,మాదాపురం గ్రామానికి చెందిన బెజగం అశోక్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అశోక్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఫార్మసిస్ట్ చట్టాల అమలుకు, రిజిస్టర్ ఫార్మసిస్టుల హక్కుల సంరక్షణకు, వారి ఉద్యోగ ఉపాధి అవకాశాల కల్పనకు ఎల్లవేళలా కృషి చేస్తానని, తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పజెప్పిన సత్యనారాయణ గౌడ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లో చేరిక



**నారాయణఖేడ్, విశాల భారతి**
జహీరాబాద్ మాజీ ఎమ్మెల్సీ ఫారిదోద్దిన్ కుమారుడు తన్వీర్ మంగళవారం సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజానర్సింహా, జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి సురేష్ షేట్కార్, జహీరాబాద్ అసెంబ్లీ ఇంచార్జి చంద్రశేఖర్ , గిరిదర్ రెడ్డి, ఉజ్వల్ రెడ్డి ఉన్నారు.



# ఖాజాబి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి

**దేవరుప్పుల, విశాలభారతి:** సీతారాంపురం గ్రామానికి చెందిన వీఆర్ఏ ఖాజాబి గత వారం మరణించారు. విషయం తెలుసుకున్న మంత్రి మంగళవారం వారి ఇంటికి వెళ్ళి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వెంట బిఆర్ఎస్ నాయకులు బస్వ మల్లేశ,తాటిపెల్లి మహేష్,మహ్మద్ యాకూబ్, మేడ వెంకటేష్,ఖాజాబి కుటుంబ సభ్యులు తదితరులున్నారు.



# రోడ్డుపై ఎద్దులు హల్ చల్

**కోదాడ, విశాలభారతి:** రెండు ఎద్దులు కోదాడ పట్టణంలోని రామాలయం వద్ద ప్రధాన రహదారిపై పోట్లాడుకుంటూ హల్చల్ చేశాయి. సుమారు గంటకు పైగా ఎద్దులు యుద్ధం సృష్టించాయి. రోడ్డుపై కొద్ది మేరకు ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. స్థానికులు ఎంత విడదీయాలని చూసిన అవి ఆగలేదు నీళ్లు పోస్తూ కర్రలతో వాటిని భయపెట్టే ప్రయత్నం చేసినప్పటికీ ఏమాత్రం తగ్గలేదు ఒకదానికి ఒకటి పొడుచుకుంటూ జనం మీదకు వెళ్లాయి. చాలా సేపటికి ఆర్టిసి బస్సు ఎదురు రావడంతో ఎద్దులు పొడుచుకుంటూ వెళుతూ ఆర్టీసీ బస్సుకు డివైడర్ కు మధ్యలో ఒక ఎద్దు ఇరుక్కుపోవడంతో మిగతాది వెనుదిరిగింది. దుకాణాలకు ఎదురుగా రహదారికి పక్కన పార్కింగ్ చేసిన ద్విచక్ర వాహనాలు ధ్వంసం అయ్యాయి.

# సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేసేలా ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తాం

- మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి*



**వనపర్తి విశాల భారతి:**కేసీఆర్ హయంలో ప్రారంభమైన ప్రాజెక్టులు పూర్తి చేసేలా ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి, బీడు భూములకు సాగునీరు అందిస్తామని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా వనపర్తి జిల్లా ఖిల్లా ఘనపురంలోని పద్మశాలి భవన్ లో జరిగిన పార్టీ మండల స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. వనపర్తి జిల్లాను సస్యశ్యామలం చేసే గణప సముద్రం, బుద్దారం రిజర్వాయర్లను ప్రారంభించిన ఘనత కేసిఆర్ దేనన్నారు. ప్రాజెక్టులను పూర్తి చేయడంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి చిత్తశుద్ధి లేదన్నారు.

**హామీలను విస్మరించిన కాంగ్రెస్ ను ఓడించాలి:** ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో విఫలమైందని నాగర్ కర్నూలు పార్లమెంట్ భారాస అభ్యర్థి డా.ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ విమర్శించారు. రాష్ట్రంలో కరువు వచ్చి రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నా ప్రభుత్వ స్పందించడం లేదన్నారు. రైతులకు రెండు లక్షల రుణమాఫీ, రైతుబంధు,కళ్యాణ లక్ష్మి కింద ఆడ బిడ్డలకు తులం బంగారం ఇవ్వడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. భారాస ఎంపీగా గెలిచి, కుమారుడు ఎంపీ టికెట్ కోసం పార్టీ మారిన పోతుగంటి రాములు వెనుకబడిన ప్రాంతాన్ని అభివృద్ధి చేయడంలో పూర్తిగా నిర్లక్ష్యం వహించారన్నారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్,నాగర్ కర్నూల్ పార్లమెంట్ సోషల్ మీడియా ఇంఛార్జి అభిలాష్ రావు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు పనులు ప్రారంభించకపోతే ఆమరణ నిరాహారదీక్ష చేస్తాం



**చిగురుమామిడి, విశాల భారతి:**కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం సుందరగిరి నుండి గాగిరెడ్డిపల్లి మీదుగా ఇందుర్తి వరకు 19కోట్ల రూపాయలతో డబుల్ రోడ్ కోసం నిధులు మంజూరు కావడంతో సబందిత కాంట్రాక్టర్ పనులు మొదలుపెట్టి కంకర పోసి మధ్యంతరంగా పనులు ఆఫ్ చేసి వెళ్లిపోవడంతో గ్రామస్తులు చాలా ఇబ్బందులు పడుతున్నారు అన్నారు. వాహనాలు నడుస్తుంటే వెలువడే దుమ్ము ధూళితో ప్రజలు నానా ఇబ్బందితో పాటు అనారోగ్య పాలవుతున్నారు అన్నారు. ఈ వారం రోజుల్లో తారు రోడ్డు వేయకపోతే గ్రామస్తులతో కలిసి ఆమరణ నిరాహార దీక్ష చేపడతామన్నారు.



# చాయ్ పే చర్చ కార్యక్రమంలో ధర్మపురి అర్వింద్

**బాల్కొండ,విశాలభారతి:** అయోధ్యలో రాముడి విగ్రహం ప్రతిష్ఠించిన తర్వాత వస్తున్న మొదటి శ్రీరామనవమి కాబట్టి ఈ పండుగను ప్రజలు ఘనంగా జరుపుకోవాలని నిజామాబాద్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి ధర్మపురి అర్వింద్ అన్నారు. బాల్కొండ నియోజకవర్గం భీమ్‌గల్ పట్టణ కేంద్రంలోని బ్రహ్మ లింగేశ్వర టీ పాయింట్ దగ్గర ఏర్పాటు చేసిన చాయ్ పే చర్చ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముందుగా ఆయన దేశ ప్రజలకు శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో బీఆర్ఎస్ భీమ్‌గల్ బస్ డిపోను తెరిచి మళ్ళీ ఎన్నికలు కాగానే దాని మూసివేశారని అన్నారు.అలాగే కాంగ్రెస్ కూడా ఎన్నికల్లో ఆరు గ్యారెంటీ లు అని హామీలు ఇచ్చి ఎన్నికలు అయ్యాక ఏ గ్యారెంటీలను పూర్తి స్థాయిలో అమలు చేయాలేదని తెలిపారు. దేశ ప్రజలకు ఒక్కటే గ్యారెంటీ అది మోదీ గ్యారెంటీ వేరే గ్యారెంటీ ఏది లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా భీమ్‌గల్ ప్రజలు పలు సమస్యలను అర్వింద్ దృష్టికి తీసుకెళ్లారు. వాటి పరిష్కారానికి కృషి చేస్తానని అర్వింద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మల్లికార్జున్ రెడ్డి,నిజామాబాద్ మున్సిపల్ ఫ్లోర్ మెంబర్ స్రవంతి రెడ్డి, పట్టణ శాఖ అధ్యక్షుడు యోగేశ్వర నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# మురుగుతో ప్రజల అవస్థలు

- ఆందోళనలో స్థానికులు
- పట్టించుకోకపోవడం లేదని ఆవేదన



**మరిపెడ, విశాలభారతి:** మండలంలోని గుండెపుడి గ్రామ పంచాయతీ పరిధిలో మురుగు నీరు నిల్వ ఉండి దుర్గంధం వెదజల్లుతుంది. ఈ డ్రైనేజీ కాలువల గుండా మురుగునీరు ప్రవహించే మార్గం లేక డ్రైనేజీ కాలువ నుంచి వెదజల్లే దుర్గంధం కారణంగా ఎప్పుడు ఎలాంటి రోగాల బారిన పడాల్సివస్తుందోనని ప్రజలు బిక్కుబిక్కుమంటూ జీవనం సాగిస్తున్నారు. గ్రామంలో నివసించే ప్రజలు ఇళ్లముందు కాలువల్లో మురుగు నీరు ఉన్నప్పటికీ తమ తలరాతలు ఇంతేనని గడుపుతూ వస్తున్నారు. దుర్వాసన వెదజల్లుతుండటంతో అనేక మందికి రోగాల భారిన పడుతున్నారు. పగలు, రాత్రి తేడా లేకుండా దోమలు దాడి చేస్తుండటంతో మలేరియా, ఫైలేరియా వంటి వ్యాధుల బారిన పడతానేమోనని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మురుగునీరు నిండి దోమల వ్యాప్తికి వృద్ధి చెందుతుంది.

ఈ అస్తవ్యస్త డ్రైనేజీ కారణంగా స్థానికులు ప్రతి రోజూ మురుగు నీటి మధ్య సహజీవనం సాగిస్తున్నారు. దీంతో రోగాలకు గురవుతున్న పరిస్థితులు దాపరిస్తున్నాయి. అధికారులు మాత్రం ఇలాంటి వాటిపై ఏమాత్రం దృష్టి పెట్టడం లేదని ఆరోపణలు వస్తున్నాయి. ఎవరైనా ప్రజలు విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లినా వారి నుంచి ఎలాంటి స్పందన కనిపించడం లేదు. ప్రజల సమస్యలు పరిష్కరించడంలో అధికారులు పూర్తిగా వైఫల్యం చెందడానికి ఈ ఘటనే నిదర్శనం. ఇప్పటికైనా అధికారులు మురుగు నీరు నిల్వ ఉండకుండా వెళ్లే మార్గం దిశగా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# నామినేషన్ల స్వీకరణకు ఏర్పాట్లు పూర్తి

- ఈ నెల 18నుండి 25 వరకు నామినేషన్ల స్వీకరణ - కలెక్టర్
- చెక్ పోస్టుల్లో పటిష్ట నిఘా భద్రత ఏర్పాట్లు - ఎస్పీ



**నల్లగొండ, విశాలభారతి:** లోకసభ ఎన్నికలకు సంబంధించి ఈ నెల 18న నోటిఫికేషన్ జారీ చేయడంతో పాటు, ఆ రోజు నుండే నామినేషన్ల స్వీకరణ ఉంటుందని జిల్లా కలెక్టర్ ,జిల్లా ఎన్నికల అధికారి, నల్గొండ లోక సభ ఎన్నికల రిటర్నింగ్ అధికారి దాసరి హరిచందన తెలిపారు.మంగళవారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రిటర్నింగ్ అధికారి ఛాంబర్ లో యస్.పి చందనా దీప్తి ఐపిఎస్ తో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల18 వ తారీఖు నుండి 25వ తారీకు వరకు ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు నల్గొండ కలెక్టరేట్ లోని రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో నామినేషన్లు స్వీకరిస్తామని తెలిపారు. సెలవు దినాలలో నామినేషన్ల స్వీకరణ ఉండదని,పోటీ చేసే అభ్యర్థులు ఫామ్ 2ఎ లో అన్ని వివరాలను పూరించి నామినేషన్ దాఖలు చేయాలని తెలిపారు. ఒక అభ్యర్థి నాలుగు షెట్ల వరకు గరిష్టంగా నామినేషన్ పత్రాలు దాఖలు చేయవచ్చని వెల్లడించారు. లోక్ సభ ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులు జనరల్ అభ్యర్థులు 25 వేల రూపాయల సెక్యూరిటీ డిపాజిట్ సమర్పించాలని, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు 12,500 రూపాయల సెక్యూరిటీ డిపాజిట్ తో పాటు, కుల ధృవీకరణ పత్రాలు సమర్పించాలన్నారు.గుర్తించిన రాజకీయ పార్టీల అభ్యర్థులను ఒకరు ప్రతిపాదిస్తే సరిపోతుందని, గుర్తింపు పొందని రాజకీయ పార్టీ, అలాగే స్వతంత్ర అభ్యర్థులను మాత్రం పదిమంది ప్రతిపాదించవలసి ఉంటుందన్నారు. నామినేషన్ తో పాటు ఫామ్ 26 ద్వారా ఆఫిడవిట్ దాఖలు చేయలని,ఈ అఫిడవిట్లో విద్యార్హతలు, కేసులు , క్రిమినల్ యాంటిసిడెన్స్ తప్పనిసరిగా పొందుపరచాలని తెలిపారు. పోటీ చేసే అభ్యర్థి 25 సంవత్సరాలు వయసు కలిగి. ఉండి, భారతీయుడై ఉండలని, ఏదైనా నియోజకవర్గము నుండి ఓటరుగా నమోదయి ఉండాలని ,అయితే సంబంధిత రిటర్నింగ్ అధికారి నుండి ఆ విధంగా ధ్రువపత్రాన్ని తీసుకురావాల్సి ఉంటుందని తెలిపారు. నల్గొండ లోకసభ నియోజకవర్గంలో 2061 పోలీస్ స్టేషన్లో 17 లక్షల 22,521 మంది ఓటర్లు ఉన్నారని , వీరిలో 1819 వయసు గ్రూపు వాళ్ళు 60116 మంది ఓటర్లు ఉండగా,85 సంవత్సరాలు నిండిన సీనియర్ సిటిజన్స్ 9587 మంది ఓటర్లుగా ఉన్నారని తెలిపారు. సమావేశంలో స్పెషల్ కలెక్టర్ నటరాజ్, మీడియా నోడల్ అధికారి ,పరిశ్రమల శాఖ జిల్లా మేనేజర్ కోటేశ్వరరావు, కేంద్ర ప్రభుత్వ ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ కోటేశ్వరరావు, సమాచార శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ యు. వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పథకాల అమలుపై సమీక్ష సమావేశం

- నీటి సరఫరా లో జాప్యం వద్దు
- ధాన్యం కొనుగోల్లని వేగవంతం చేయాలి
- అధికారులతో సమీక్ష సమావేశంలో డిఆర్డిఓ

**నల్లగొండ, విశాలభారతి:** ప్రభుత్వ పథకాలు, నీటి సరఫరా, ధాన్యం కొనుగోళ్ల నిర్వహణ లపై డిఆర్డివో టి.నాగిరెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ హరిచందనా దాసరి ఐఏఎస్ ఆదేశాలతో డిఆర్డివో టి నాగిరెడ్డి తిప్పర్తి, మాడుగుల పల్లి, మునుగోడు, చండూరు మండలాలకి సంబంధించిన ఎంపిడిఓ, ఎంపీవో, ఎఈఈ ఆర్ డబ్ల్యు ఎస్, ఈజీఎస్, సెర్ఫ్ సిబ్బంది, పంచాయతీ సెక్రటరీలు ఇతర మండల స్థాయి సిబ్బంది తో నీటి సరఫరా, ధాన్యం కొనగోలు కేంద్రాల నిర్వహణ, అమ్మ ఆదర్శ పాఠశాలల పనితీరు, స్కూల్ పిల్లలకు యూనిఫాం కుట్టి అందించుట, ఉపాధి హామీ పథకం అమలు, సేర్ఫ్ పదకముల అమలు, సిబ్బంది పనితీరు తదితర అన్నీ గ్రామీణ అభివృద్ధి అంశాలపై రివ్యూ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్డివో మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల అమలులో అలసత్వంగా ఉండోద్దని, ముఖ్యంగా వేసవి కాలం దృష్ట్యా నీటి సరఫరా లో జాప్యం చేయొద్దని ప్రజలు ఇబ్బంది పడకుండా నీటి సరఫరా పై ప్రత్యేక పర్యవేక్షణ ఉండాలని తెలిపారు. అలాగే కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోలను వేగవంతం చేయాలని, కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. తీసుకోవాల్సిన చర్యలు పర్యవేక్షణ పై పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ డిప్యూటీ సిఈఓ శ్రీనివాస రావు, ఎంపీడీవోలు కె. పూజా, అనురాధ,కె. వెంకటేశ్వర్లు, వెంకటేశ్వర్ రెడ్డి, తిరుమల స్వామి తదితరులు పాల్గొన్నారు.




# సకాలంలో డబ్బులు అకౌంట్లో వేసేలా చర్యలు తీసుకోండి

**వనపర్తి విశాల భారతి:**వరి ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల్లోపు ఆన్లైన్ లో వివరాలు అప్లోడ్ చేసి రైతులకు సకాలంలో డబ్బులు అందేవిధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో నిర్దేశించిన 242 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలన్నింటినీ పూర్తి స్థాయిలో ప్రారంభించాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు కనీస మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఇప్పటికే కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు పంపించాలని, ధాన్యాన్ని కొనుగోలు చేసిన తర్వాత 24 గంటల్లోపు ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లాలోని మిల్లుల నుంచి రావాల్సిన సి.యం.ఆర్ బియ్యం సకాలంలో అందించే విధంగా ఉప తహసిల్దార్ లు పర్యవేక్షణ చేయాలని సూచించారు. ఈ సమావేశంలో డీ.ఎస్.వో శ్రీనివాసులు, డీఎం ప్రవీణ్, మార్కెటింగ్ అధికారి స్వరణ్ సింగ్, డీఆర్డీవో పీడీ, డీటీలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.



# సుధా నర్సింగ్ ఆస్పత్రిలో ఆకస్మిక తనిఖీ

- డాక్టర్ జయ చంద్రమోహన్

**వనపర్తి విశాల భారతి:**జిల్లా కేంద్రంలో కొన్ని ప్రైవేట్ హాస్పిటల్లో సహజ కానుపుకు చేయకుండా కోతలు చేయడం సరైన పద్ధతి కాదని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జయచంద్ర మోహన్ అన్నారు. మంగళవారం కలెక్టర్ ఆదేశాల మేరకు వనపర్తి జిల్లాలోని రెండు నర్సింగ్ హోమ్ లను జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జయచంద్ర మోహన్ ఆకస్మికంగా తనిఖీ చేసారు. సుధా నర్సింగ్ హోమ్ యాజమాన్యం తో మాట్లాడుతూ... సాధారణ కాన్పులు పెంచాలని సెజీరియన్ కాన్పులు తగ్గించాలి హెచ్చరించారు. సుధానర్సింగ్ హోమ్ లో మార్చి నెలలో సేజెరియన్ కాన్పులు 6, సాధారణ కాన్పులు 6, ఏప్రిల్ నెలల్లో సేజెరియన్ 4, సాధారణ కాన్పులు 2, సృష్టిహాస్పిటల్ మార్చి నెలాలో సేజెరియన్ 28, నార్మల్ 12, ఏప్రిల్ నెలలో సేజెరియన్ 5, నార్మల్ 11 జరిగినవి పేర్కొన్నారు. గర్భిణీ స్త్రీలకు ప్రత్యేకంగా వ్యాయామం, మెడిటేషన్ ప్రతి రోజు చేయించాలి అని ఆయన సూచించారు. ఆయన వెంట చంద్రయ్య మాస్ మీడియా అధికారి, J. మధు హెల్త్ ఎడ్యుకేటర్ పాల్గొన్నారు.



# కాంగ్రెస్ లో చేరిన బిఆర్ఎస్ నాయకులు

**దేవరుప్పుల, విశాలభారతి:** కడవెండి గ్రామానికి చెందిన పలువురు బిఆర్ఎస్ పార్టికి చెందిన నాయకులు పాలకుర్తి మండలకేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరాములు ఆద్వర్యంలో పాలకుర్తి నియోజక వర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన యశస్విని రెడ్డి. పాల్గొన్న రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్ పోతిరెడ్డి లీనారెడ్డి,నాయకులు తోటకూరి పాండుకృష్ణ, బోనగిరి యాకస్వామి,మాజీ సర్పంచ్ రెడ్డిరాజుల రమేష్,ఎస్సిసెల్ మండల అధ్యక్షుడు ఇనుముల నాగరాజు,తుమ్మ రాజారెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ బాష్పాక బిక్షపతి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ పంతం అచ్చయ్య,ఎర్రంరెడ్డి నరేందర్ రెడ్డి,సోషల్ మీడియా డిస్టిక్ కోఆర్డినేటర్ మాసంపల్లి సాత్విక్,పసునూరి సుధాకర్, మార్సాని శీను తదితరులు ఉన్నారు.



# 1201 పోలింగ్ కేంద్రాల్లో వెబ్ క్యాస్టింగ్

- అసెంబ్లీ సెగ్మెంట్లో సమావేశాలు నిర్వహణ
- పోస్టల్ బ్యాలెట్ పకడ్బందీగా చేపట్టాలి
- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్. వెంకట్రావ్

**సూర్యాపేట, విశాలభారతి:** లోక్ సభ ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు నియమించిన కమిటీలు తమ బాధ్యతలను బాధ్యతాయుతంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ అన్నారు. ఎన్నికల నిర్వహణ సందర్భంగా నియమించిన అధికారులు వారి బాధ్యతలు చేపట్టవలసిన అంశాలపై మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా ఎస్.పి రాహుల్ హెగ్డే, అదనపు కలెక్టర్లు సి.హెచ్. ప్రియాంక, బి.ఎస్. లత లతో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 18న నోటిఫికేషన్ విడుదలతో నామినేషన్ ప్రక్రియ మొదలవుతుందని ఆదిశగా జిల్లాలో ఎం.సి.సి బృందాలు నిరంతరం నిఘా ఉంచాలని సూచించారు. అన్ని చెక్ పోస్టుల్లో మరింత నిఘా ఉంచాలని జిల్లాలో అక్రమ మద్యం, నగదు, బంగారం ఇతర వస్తువులు రాకుండా పటిష్ఠ చర్యలు చేపట్టాలని అన్నారు. వచ్చే 18న రెండో విడత ర్యాండమైజేషన్ చేపడుతామని అలాగే సింబల్స్ ప్రక్రియలో జాగ్రత్తలు పాటించాలని సూచించారు. నాలుగు నియోజక వర్గాల్లో పోలీస్, సెక్టార్ అధికారులు సమావేశాలు ఏర్పాటు చేసుకోవాలని, జిల్లాలో 1201 పోలింగ్ కేంద్రాల్లో వెబ్కాస్టింగ్ తో పాటు సమస్యాత్మక కేంద్రాల్లో లోనా బయట కూడా వెబ్కాస్టింగ్ చేపట్టాలని సూచించారు. సీజర్ లో 181 కేసులకు గాను 162 కేసులు పరిశీలన తదుపరి విడుదల చేశామని అన్నారు. పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ నియమించిన బృందాలు పకడ్బందీగా చేపట్టాలని జిల్లాలో ఎన్నికల నిర్వహణ సిబ్బంది అలాగే ఇతర అధికారులు 7194 మంది ఉన్నారని అలాగే 85 సంవత్సరాలు పైబడిన వృద్ధులు 6070, 40 శాతం అంగవైకల్యం ఉన్న 16949 మందికి 12 డి అందించాని ప్రతి ఒక్కరు పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ సద్వినియోగం చేసుకునేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ఆయా నియోజక వర్గంలో పేసిలిటేషన్ కేంద్రాలు ఏర్పాటు చేశామని అలాగే ఇతర జిల్లాల కూడా ఫ్రీసిలిటేషన్ కేంద్రాలు ఏర్పాటు చేయడం వలన ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవచ్చని తెలిపారు. త్వరలో రెండో ర్యాండమైజేషన్ నిర్వహిస్తామని అన్నారు. సమావేశంలో అదనపు ఎస్పీ నాగేశ్వర రావు, ఆర్.డి.ఓ లు సూర్యనారాయణ, వేణు మాధవ్, శ్రీనివాస్, నోడల్ అధికారులు, తహశీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు

- కౌన్సిలర్ ఆలగడప గిరిధర్ ఆధ్వర్యంలో చేరికలు

**మిర్యాలగూడ, విశాలభారతి:** రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నల్లగొండ కాంగ్రెస్ పార్టీ పార్లమెంటరి సన్నాహక సమావేశంలో భాగంగా మంగళవారం 30 వ వార్డు మాజీ కౌన్సిలర్ ఆలగడప గిరిధర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కార్యక్రమాలను చూసి 30 మంది కార్యకర్తలు ఆకర్షితులై పార్టీలో చేరారు. వారికి గిరిధర్ కండువా కప్పి ఆహ్వానించారు.పార్లమెంటరీ సన్నాహక సమావేశానికి కాంగ్రెస్ పార్టీ మాజీ కౌన్సిలర్ ఆలగడప గిరిధర్ ఆధ్వర్యంలో 100 మంది బైకులతో,1000 మంది కార్యకర్తలతో సన్నాహక సమావేశానికి భారీ ర్యాలీగా బయలుదేరి కేరింతలతో, డబ్బులతో,నినాదాలతో 30 వ వార్డు అంతా తిరిగిన అనంతరం ఎన్ఎస్పి క్యాంపు లో జరిగే సమావేశానికి భారీ సంఖ్యలో హాజరయ్యారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు ఓటు వేసి రఘువీర్ రెడ్డి ని భారీ మెజార్టీ గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు ఇన్చార్జులు వార్డు కార్యకర్తలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## ప్రశంసలు అందుకుంటున్న ఫీల్డ్ అసిస్టెంట్

- **అవినీతికి తావు లేకుండా పని చేపిస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్**
- **బిజెపి ఓబిసి మోర్ఛ అధ్యక్షుడు సొంటి రజనీకాంత్ గౌడ్**

**మరిపెడ, విశాలభారతి:** మండలంలో ఎర్జర్ల గ్రామపంచాయతీ కి చెందిన ఫీల్డ్ అసిస్టెంట్ గోపి విష్ణు ప్రతిరోజు ఉపాధి హామీ పనులకు సంబంధించిన కూలీలను ఫీల్డ్ దగ్గరికి తీసుకెళ్లి వడదెబ్బ తగలకుండా తీసుకోవలసిన జాగ్రత్తలను దగ్గర ఉండి పరిశీలిస్తూ పని ముగించుకునేంతవరకు అక్కడే ఉండి తోటి కూలీలతో సమానంగా వాళ్లతో కలిసి పని చేసినంత వరకు వారికి సకలంలో కొలతలు తీసుకుని ఎలాంటి అవినీతికి తావు లేకుండా వారం వారం బిల్లులను సకాలంలో పాస్ చేపిస్తూ ఎర్జర్ల గ్రామ పంచాయతీ విజిఎస్ కూలీల మన్ననాలను అందుకుంటున్నాడని గ్రామ ప్రజలు మరియు విజిఎస్ కూలీలు మరియు బిజెపి ఓబీసీ మోర్చా మరిపెడ మండల అధ్యక్షుడు సొంటి రజనీకాంత్ గౌడ్ మాట్లాడుతూ ఇలాగే మంచి పనులు చేస్తూ మండల స్థాయిలో పేరు తెచ్చుకోవాలని కోరారు.




## కెసిఆర్ ప్రజాఆశీర్వాద సభకు తరలి వెళ్లిన బిఆర్ఎస్ శ్రేణులు

- **జెండా ఊపి కార్ల ర్యాలీ ప్రారంభించిన ఎమ్మెల్యే జిఎంఆర్**

**పటాన్ చెరు,విశాలభారతి:** లోక్ సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం సాయంత్రం ఆందోల్ నియోజకవర్గం సుల్తాన్పూర్ గ్రామ పరిధిలో ఏర్పాటు చేసిన ప్రజా ఆశీర్వాద సభకు పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో సుమారు 500 కార్లలో ర్యాలీగా బయలుదేరి సభా ప్రాంగణానికి తరలి వెళ్లారు. పటాన్ చెరు డివిజన్ పరిధిలోని జిఎంఆర్ ఫంక్షన్ హాల్ వద్ద ఏర్పాటు చేసిన ర్యాలీని ఎంఎల్ఏ జిఎంఆర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో అత్యధిక స్థానాలు గెలవడంతో పాటు, మెదక్ గడ్డపై మరోసారి గులాబీ జెండాను రెపరెపలాడిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు కార్యకర్తలు, భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి ఉద్యమ నాయకుడు బిఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చటారి దశరథ్, పుట్టినరోజు సందర్భంగా మంగళవారం మాజీ సీఎం జాతీయ అధ్యక్షుడు కేసీఆర్ ను మర్యాద పూర్వకంగా కలిసి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా కేసీఆర్ దశరథ్ కు శాలువా కప్పి భుజం తట్టి ఆశీర్వదించారు.



## వడదెబ్బ లక్షణాలపై అవగాహన

**మోతె, విశాలభారతి :** వడదెబ్బ లక్షణాల పై అవగాహన కల్పించడం జరుగుతుందని హెల్త్ సూపర్ వైజర్ కమలమ్మ అన్నారు. మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో వడదెబ్బ గురించి సిరికొండ గ్రామ పంచాయితీ పరిదిలో ఉపాధి హామీ కార్మికులకు వడదెబ్బ లక్షణాలు, జాగ్రత్తల గురించి అవగాహన కార్యక్రమంలో సూపర్ వైజర్ కమలమ్మ అవగాహన కల్పించారు. ఈ వేసవిలో ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నందున ప్రజలు ఉదయం 10 గంటల లోపు సాయంత్రం 4 గంటల తరువాత పనికి వెళ్ళాలని సూచించారు. వడదెబ్బ లక్షణాలు చెమట పట్టక పోవడం, శరీర ఉష్ణోగ్రత పెరగడం, వణకు పుట్టడం, మగతగా ఉండడం, పిట్ రావడం, పాక్షికంగా అపస్మారక స్థితి లోకి వెళ్ళడం జరుగుతుంది తరుచుగా మంచినీళ్ల త్రాగడం, మజ్జిగ, నిమ్మ రసం, కొబ్బరి నీళ్లు, పల్ల రసాలు తీసుకోవాలన్నారు. అత్యవసర పరిస్థితుల్లో బయటికీ వెళితే, కాళ్ళకు చెప్పులు ధరించడం టోపి గొడుగు తేలిక పాటి తెల్లని కాటన్ దుస్తులు ధరించాలని సూచించారు. రోడ్ల పై దొరికే పానీయాలు తీసుకోకూడదని కోరారు. ప్రతి గ్రామంలో గ్రామ పంచాయతీ, అంగన్వాడీ టీచర్లు, ఆశ కార్యకర్తలు,పోస్ట్ ఆఫీస్, ఫీల్డ్ అసిస్టెంట్లు, రేషన్ డీలర్ వద్ద ఓ అర్ యస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచడం జరిగిందని అత్యవసర పరిస్థితుల్లో ప్రాధమిక ఆరోగ్య కేంద్రం యందు వైద్య సేవలు వినియోగించు కావాలని తెలిపారు. కార్యక్రమంలో సిస్టర్స్ విజయ లక్మి, జయసుధ, సుచరిత ఆశా లు స్వాతి, గురులక్మి, ఉమ,ముత్యాలు, లలిత తదితరులు పాల్గొన్నారు.



## రైతులు నీళ్ల కోసం కేసీఆర్ వైపు చూస్తున్నారు

- **వరంగల్ పార్లమెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్.సుధీర్ కుమార్**

**దేవరుప్పుల, విశాలభారతి:** మండల కేంద్రంలోని తిరుమల గార్డెన్ లో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు తీగల దయాకర్ గౌడ్ అధ్యక్షతన దేవరుప్పుల మండల బిఆర్ఎస్ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. సమావేశానికి మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు,వరంగల్ బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి వరంగల్ జెడ్పీ చైర్మన్ డాక్టర్ సుధీర్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ సుధీర్ కుమార్ మాట్లాడుతూ సాధ్యంకాని హామీలు ఇచ్చి ప్రజలను మభ్యపెట్టి కాంగ్రెస్ పార్టీ గెలిచిందని ,కానీ ఇప్పటి వరకు నెరవేర్చక కోవడంతో ఇప్పుడు కేసీఆర్ ను ప్రజలు గుర్తు చేసుకుంటున్నారని, గెలిచిన వెంటనే రైతులకు రుణమాఫీ అని ఇంతవరకు చేయకపోగా ఆగస్టులో ఇస్తానని రేవంత్ చెబుతున్నారని అన్నారు. ఒకప్పుడు వానెప్పుడొస్తుందా అని రైతులు మబ్బుల వైపు చూసేదని, కానీ ఇప్పుడు నీళ్ళు వస్తలేవంటే ప్రజలంతా కేసీఆర్ వైపు చూస్తున్నారని అన్నారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతి కార్యకర్త కూడా ఒక సైనికుడిలా పని చేయాలని, నా రాజకీయ జీవితంలో కడియం లాంటి మోసకారిని నేను చూడలేదని, నాలుగు సార్లు ఓడిపోయిన కడియం ఒక్కసారి ఓడిపోయిన నన్ను విమర్శించడం సిగ్గు చేటని, కెసిఆర్ కు ద్రోహం చేశాడని, కేసీఆర్ నీకు అన్ని విధాలా పదవులు ఇచ్చి,నీ బిడ్డకు ఎంపి టికెట్ ఇస్తే కేసీఆర్ కు,బిఆర్ఎస్ పార్టీకి మోసం చేశావని, కేసీఆర్ పై అభిమానం ఉందని ,ఎంపి ఎన్నికల్లో కడియం పై పగ ఉందని అన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా నాయకుడు పల్లా సుందర్ రాంరెడ్డి, ఎంపిపి బస్వ సావిత్రి మల్లేశం, ప్రధాన కార్యదర్శి చింత రవి బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ లో చేరిన బీఆర్ఎస్ పార్టీ కీలక నేతలు

- **యాచారం మండలంలో ఖాళీ అవుతున్న కారు పార్టీ**
- **కాంగ్రెస్ పార్టీలో చేరిన బీఎన్ రెడ్డి ట్రస్ట్ చైర్మన్ బిలకంటి చంద్ర శేఖర్ రెడ్డి సహా వందమంది నేతలు**

**ఇబ్రహీంపట్నం,విశాలభారతి:** రాష్ట్రంలో అధికార పగ్గాలు చేపట్టి ఊపు మీదున్న కాంగ్రెస్ లోకి చేరికల ప్రవాహం మొదలవుతోంది. చేరికలను ఆహ్వానించాలని హస్తం పార్టీ నాయకత్వం నిర్ణయించటంతో ఇతర పార్టీలకు చెందిన నేతలు ఒక్కొక్కరుగా కాంగ్రెస్ బాట పడుతున్నారు. యాచారం మండలంలోని నందివనపర్తి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుడు , బీఎన్ రెడ్డి ట్రస్ట్ చైర్మన్ బిలకంటి చంద్ర శేఖర్ రెడ్డి తో పాటుగా గ్రామంలోని బీఆర్ఎస్ పార్టీ కి చెందిన 100 మందికి పైగా నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. మంగళవారం తొర్రూరు లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి , తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు చల్లా నర్సింహ రెడ్డి సమక్షంలో చంద్ర శేఖర్ రెడ్డి తో పాటుగా ఆయన అనుచరులు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ పార్టీలో చేరిన కార్యకర్తలందరినీ కంటికి రెప్పలా కాపాడుకుంటానని హామీ ఇచ్చారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కాంగ్రెస్ నాయకులు ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొన్నారని అన్నారు. పార్టీ బలోపేతం కోసం ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ అందిస్తున్న ఆరు గ్యారెంటీ పథకాలు మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు 2,500లు, రైతు భరోసా ద్వారా ఎకరానికి 15 వేలు, వ్యవసాయ కూలీలకు 12 వేలు, గృహజ్యోతి పథకంతో ప్రతి మహిళ కుటుంబానికి 200 యూనిట్ల ఉచిత కరెంట్, ఇందిరమ్మ పథకం ద్వారా ఇల్లు లేనివారికి ఇంటి నిర్మాణం కోసం 5 లక్షలు, యువ వికాసం కింద 5 లక్షల విద్య భరోసా కార్డు అమలు చేస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ అందిస్తున్న ఆరు గ్యారెంటీ పథకాల గురించి ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించడానికి ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని రంగారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో యాచారం మండల అధ్యక్షుడు మస్కు నర్సింహ, మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు, కొంగళ్ళ జోగిరెడ్డి, పంది సుధాకర్, ప్రవీణ్ రెడ్డి , శివలింగా చారి , ముచ్చర్ల యాదగిరి , మేకం శంకర్, పెరుమండ్ల రమేష్ , తదితరులు పాల్గొన్నారు.

**పతనం దిశగా..**

వాస్తవాలు ఎప్పుడూ కఠినంగానే ఉంటాయి. యాచారం , ఇబ్రహీంపట్నం లో బీఆర్ఎస్ పార్టీ పతనం ప్రారంభమైనట్లు ప్రచారం సాగుతోంది. బీ ఎన్ రెడ్డి ట్రస్ట్ చైర్మన్ బిలకంటి చంద్ర శేఖర్ రెడ్డి రాకతో కాంగ్రెస్ పార్టీ యాచారం లో తిరుగులేని శక్తిగా ఎదుగుతుందని పలువురు నేతలు పేర్కొంటున్నారు. ఆయన సున్నిత మనస్తత్వం , ఆపదలో ఎన్నో పేద కుటుంబాలకు ట్రస్ట్ తరుపున సహాయ సహకారాలు అందిస్తూ వారికి అండగా నిలుస్తున్నారు. భువనగిరి పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా చేసుకొని విజయం సాధించేందుకు తన వంతుగా కృషి చేస్తామని ఆయన అంటున్నారు.



## అత్యధిక మెజార్టీ సాధించాలి

- **రాహుల్ గాంధీని ప్రధాని చేయటమే లక్ష్యంగా పనిచేయాలి**
- **కాంగ్రెస్ శ్రేణులకు మంత్రి ఉత్తమ్ పిలుపు**

**నడిగూడెం, విశాలభారతి**: రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పనిచేయాలని రాష్ట్ర ఇరిగేషన్,పౌరసరఫరాల శాఖామంత్రివర్యులు నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని కొల్లు కోటయ్య ఫంక్షన్ హాల్ నందు నిర్వహించిన నడిగూడెం, మునగాల, మోతె మండలాల కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశానికి కోదాడ శాసన సభ్యురాలు నలమాద పద్మావతి రెడ్డితో కలిసి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో నల్గొండ పార్లమెంట్ అభ్యర్థి కుందూరి రఘువీర్ రెడ్డిని రాష్ట్రంలోనే భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో పీసీసీ డెలిగేట్ సభ్యులు చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు బూత్కూరి వెంక రెడ్డి,కీసర సంతోష్ రెడ్డి, కొప్పుల జైపాల్ రెడ్డి, జడ్పిటిసిలు బాణాల కవిత నాగరాజు, పందిళ్ళ పెల్లి పుల్లారావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బుచ్చి పాపయ్య వైస్ ఎంపీపీ బడేటి వెంకటేశ్వర్లు, ఎంపీటీసీలు గుండు శ్రీను, శెట్టి జ్యోతి సతీష్, తదితరులు పాల్గొన్నారు.



## ఇబ్రహీంపట్నంలో గులాబీ పార్టీకి భారీ షాక్

- **కాంగ్రెస్ పార్టీలో చేరిన డీసీసీబీ చైర్మన్**

**ఇబ్రహీంపట్నం,విశాలభారతి:** ఇబ్రహీంపట్నంలో సిట్టింగ్ సీటును కోల్పోయి తీవ్ర నిరాశలో ఉన్న బీఆర్ఎస్కు మరో కోలుకోలేని దెబ్బ తగిలింది. తుర్కయంజాల్ మున్సిపాలిటీలో గులాబీ పార్టీకి పెద్ద దిక్కుగా, బలమైన నేతగా ఉన్న సీనియర్ నాయకుడు, డీసీసీబీ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య కాంగ్రెస్ గూటికి చేరారు. మంగళవారం తొర్రూరు లోని ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసులో మల్‌రెడ్డి రంగారెడ్డి సమక్షంలో తన అనుచరులతో కలిసి సత్తయ్య హస్తం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. సత్తయ్యకు, ఆయన అనుచులకు తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి, మల్‌రెడ్డి రంగారెడ్డి, జిల్లా అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. తదనంతరం సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి శాలువాతో సత్కరించారు. ఆయన ఆశీర్వాదాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు రంగారెడ్డి, మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని నమ్మి బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్‌లో చేరుతున్నారని అన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీలను నమ్మి ప్రజలు హస్తం పార్టీని ఆదరించారని అన్నారు. దేశంలో బీజేపీ ప్రభుత్వం పట్ల తీవ్ర వ్యతిరేకత ఉందని, వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు. రాహుల్‌ను ప్రధానిని చేయడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని సూచించారు. తెలంగాణలో 14 ఎంపీ సీట్లు గెలిచి గిఫ్ట్ ఇవ్వాలని పిలుపునిచ్చారు. అనంతరం సత్తయ్య మాట్లాడుతూ కాంగ్రెస్‌లో చేరడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. తిరిగి సొంతగూటికి వచ్చినట్లుగా ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ ద్వారా ప్రజలకు మరింత సేవ చేస్తానని అన్నారు. నిధులు తీసుకువచ్చి బ్యాంక్ అభివృద్ధికి, రైతుల సంక్షేమానికి కృషి చేస్తానని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కొత్తకుర్మ మంగమ్మ శివకుమర్, నోముల కృష్ణ గౌడ్, గుండ్లపల్లి ధనరాజ్ గౌడ్, కొశికె ఐలయ్య, పుల్లగుర్రం విజయానంద్ రెడ్డి, గుండా ధన్‌రాజ్, రెవల్లె యాదగిరి, మేతరి దర్శన్, సుజాత అలీ, తాటిచెట్టు అశోక్ గౌడ్, సామ భీం రెడ్డి, బారు శ్రీనివాస రావు (బొగ్గు శ్రీను), కొల్లూరి నిరంజన్ రెడ్డి, మేతరి శంకర్, చేగూరి వెంకటేష్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఈటల రాజేందర్ ను భారీ మెజార్టీతో గెలిపించండి

- **సామా రంగారెడ్డి.**

**ఎల్బీనగర్ విశాలభారతి:** పార్లమెంట్ ఎన్నికల దృశ్య బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి కార్యాలయంలో నిర్వహించిన బూత్ ఇంఛార్జి ల,బూత్ అధ్యక్షుల సమావేశ కార్యక్రమానికి రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు సామా రంగారెడ్డి పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా సామా రంగా రెడ్డి మాట్లాడుతూ వచ్చే ఎన్నికలలో మరొకసారి మోడీ పాలనను ప్రజలు కోరుకుంటున్నారని భారతదేశం అభివృద్ధి చెందాలన్నా సుభిక్షంగా ఉండాలన్న మోడీ సర్కార్ రావాలని దానికోసం మనందరం భారతీయ జనతా పార్టీ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి మల్కాజ్గిరి ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్ ని భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ లచ్చి రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.



## విద్యకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి

- **అంగన్వాడీ సూపర్వైజర్ శ్రీలత**

**మరిపెడ, విశాలభారతి:** మండలంలో బాలల విద్యకు అంగన్వాడీలు అత్యంత ఆవశ్యకమని, నిరుపేదలు పిల్లలను ఇంటి వద్ద వదిలి పనులకు వెళ్లేసమయంలో అంగన్వాడీ పాఠశాలలు వారికి ఎంతగానో ఉపయోడపడతాయని అంగన్వాడీ సూపర్వైజర్ శ్రీలత అన్నారు. మంగళవారం ఆమె మరిపెడ మండలంలోని అనేపురం వెంకటయ్య తండా అంగన్ వాడీ కేంద్రంలో నిర్వహించిన బాలల కాన్వగేషన్ డేకు హాజరై మాట్లాడారు. పిల్లలకు చదివించటం, వారి మానసిక ఎదుగుదలకు సంబంధించి తల్లిదండ్రులకు వివరించారు. అనంతరం బాలల ప్రోగ్రెస్ కార్డులను తల్లిదండ్రులకు అందించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు గూగులోతు కవిత, మల్లికాంబ, హెల్పర్ సిహెచ్ పార్వతి,గర్భిణీలు బాలింతలు పాల్గొన్నారు.

## మధుయాష్కి గౌడ్ ని ఫోన్లో పరామర్శించిన రాహుల్ గాంధీ

**ఎల్బీనగర్, విశాలభారతి:** కాంగ్రెస్ పార్టీ జాతీయ నేత రాహుల్ గాంధీ టీపీసీసీ క్యాంపెయిన్ కమిటీ చైర్మన్ మధుయాష్కి గౌడ్ ని ఫోన్లో పరామర్శించారు. మధుయాష్కి గౌడ్ మాతృమూర్తి అనసూయ సోమవారం ఉదయం మరణించిన విషయం తెలిసినదే. ఆమె మరణ వార్త తెలుసుకున్న రాహుల్ గాంధీ మంగళవారం నాడు మధ్యాహ్నం సమయంలో మధు యాష్కి గౌడ్ కి ఫోన్ చేశారు. తల్లి అనసూయగా ఎలా మరణించారన్న విషయాలను అడిగి తెలుసుకున్నారు. అనసూయ మరణం పట్ల సంతాపం తెలిపారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. బాధాకరమైన సమయంలో మధు యాష్కి గౌడ్ , కుటుంబ సభ్యులు మానసిక ధైర్యంతో ఉండాలని పేర్కొన్నారు.



రాహుల్ గాంధీ వారి పట్ల తన ప్రేమ ఆప్యాయతను సానుభూతిని ప్రకటించారు.

## చిట్యాల రాజుకు ఓయూ డాక్టర్ ప్రధానం

**సికింద్రాబాద్, విశాలభారతి:** ఓయూ ఇంజనీరింగ్ కళాశాల కంప్యూటర్ సైన్స్ విభాగంలో డాక్టర్ ఏ.వి కృష్ణ ప్రసాద్ పర్యవేక్షణలో ( గైడ్ షిప్ ), లో " ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ నెట్వర్క్ కు అనుసంధానం ఐయ్యే స్మార్ట్ డివైసెస్ అతంటికేషన్ మరియు డేటా సెక్యూరిటీ విషయంలో ఎదురయ్యే సవాళ్లకు మిషన్ లెర్నింగ్ సహాయము తో పరిష్కార మార్గాలు "అనే అంశంపై తన పరిశోధన గ్రంథాన్ని సమర్పించినందుకు ఓయు పరీక్షల విభాగం చిట్యాల రాజుకు ఉస్మాని విశ్వవిద్యాలయం డాక్టరేట్ ప్రధానం చేసింది. డాక్టర్ రాజు సూర్యాపేట జిల్లా , నేరేడుచర్ల మండలం దిర్శించర్ల గ్రామంలో దావీదు , నీలమ్మ దంపతులకు మూడో సంతానంగా జన్మించిన రాజు నేడు దేశంలో ప్రతిష్టాత్మకంగా అయిన ఓయూ నుండి డాక్టరేట్ పొందటం పట్ల పలువురు డాక్టర్ రాజును అభినందించి ప్రశంసలు కురిపించారు. డాక్టర్ రాజు తన భార్య కవిత , తల్లి నిలమ్మ , గైడ్ సహకారంతోనే పిహెచ్డి పూర్తి చేసినట్లు చెప్పారు. రాజు సైపరాబాద్ సైన్స్ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ ( కాంట్రాక్టు ), గా పనిచేస్తున్నారు. ప్రస్తుతం రాజు రాష్ట్ర సెల్ఫ్ ఫైనాన్స్ టీచర్స్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులుగా పనిచేస్తున్నారు. మూడు పరిశోధన పత్రాలు జాతీయ అంతర్జాతీయ జర్నల్స్ లాలో ప్రచురితమైనాయి. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ మీ ఓపెన్ లెర్నింగ్ విభాగం లో కంప్యూటర్ సైన్స్ కోర్సులకు అయిన రచించిన పుస్తకాన్ని అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ వారు ఉపయోగిస్తున్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక

సినిమా
www.vishalabharati.com
epaper:vishalabharati.com
7
బుధవారం, 17.04.2023
హైదరాబాద్
vishalabharathi Telugu Daily



# 'రత్నం'ట్రైలర్.. యాక్షన్ సీక్వెన్స్‌తో ఊచకోత

మాస్, యాక్షన్ హీరో విశాల్ ప్రస్తుతం రత్నం సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. జీ స్టూడియోస్‌తో పాటు స్టోన్ బెంచ్ ఫిల్మ్స్ సంయుక్తంగా 'రత్నం' చిత్రాన్ని నిర్మించారు. కార్తికేయన్ సంతానం నిర్మాతగా వ్యవహరించారు. యాక్షన్ డైరెక్టర్ హరి ఈ మూవీకి దర్శకత్వం వహించారు. హరి దర్శకత్వంలో రాబోతుండటంతో రత్నం మీద మంచి హైప్ ఏర్పడింది. ఈ మూవీని శ్రీ సిరి సాయి సినిమాస్ బ్యానర్ మీద తెలుగులో సీహెచ్ సతీష్ కుమార్, కే రాజ్ కుమార్ సంయుక్తంగా ఏప్రిల్ 26న రిలీజ్ చేస్తున్నారు. ఇప్పటి వరకు రిలీజ్ చేసిన గ్లింప్స్, సాంగ్స్ అన్నీ కూడా సోషల్ మీడియాలో మంచి ఆధరణను దక్కించుకున్నాయి. ఇక తాజాగా రిలీజ్ చేసిన రత్నం ట్రైలర్ సోషల్ మీడియాలో ట్రెండింగ్‌గా మారింది. రత్నం ట్రైలర్ చూస్తుంటే.. ఏపీ,తమిళనాడు బార్డర్ గొడవల ఆధారంగా ఈ కథ నడిచేలా ఉంది. ఇక హీరోయిన్ కోసం హీరో చేస్తున్న ఊచకోతను చూస్తుంటే మాస్ యాక్షన్ జానర్లను ఇష్టపడే ఆడియెన్స్‌కు పండుగలానే కనిపిస్తోంది. ఇక ఈ ట్రైలర్‌లో దేవీ శ్రీ ప్రసాద్ ఆర్ఆర్ అదిరిపోయింది. యాక్షన్, లవ్ సీన్లకు తగ్గట్టుగా మంచి ఆర్ఆర్ ఇచ్చారు.



# 'కన్నప్ప' లో అడుగు పెట్టిన అక్షయ్ కుమార్

డైనమిక్ స్టార్ విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్ 'భక్త కన్నప్ప'లోకి బాలీవుడ్ స్టార్ హీరో అక్షయ్ కుమార్ జాయిన్ అయ్యారు. అవా ఎంటర్‌టైన్‌మెంట్, 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ బ్యానర్‌లపై మోహన్ బాబు ఈ చిత్రాన్ని నిర్మిస్తుండగా, మహాభారత్ సిరీస్ ఫేమ్ ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వం వహించనున్నారు. మంచు విష్ణు ఈ సినిమాను భారీ ఎత్తున అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. హై టెక్నికల్ స్టాండర్డ్స్‌తో కన్నప్ప సినిమా రాబోతోంది. ఇప్పటికే న్యూజిలాండ్‌లోని అందమైన ప్రదేశాల్లో రెండు భారీ షెడ్యూల్స్‌ను కంప్లీట్ చేశారు. ప్రస్తుతం ఈ మూవీ షూటింగ్ హైద్రాబాద్‌లోని రామోజీ ఫిల్మ్ సిటీలో జరుగుతోంది. ఆల్రెడీ ఈ చిత్రంలో మోహన్ లాల్, ప్రభాస్, శరత్ కుమార్, బ్రహ్మానందం వంటి వారు ముఖ్య పాత్రలను పోషిస్తున్నారు. ఇక తాజాగా ఈ మూవీ షూటింగ్ సెట్‌లోకి బాలీవుడ్ సూపర్ స్టార్ అక్షయ్ కుమార్ జాయిన్ అయ్యారు. ఈ మేరకు అక్షయ్ కుమార్‌కు మోహన్ బాబు, విష్ణు మంచు గ్రాండ్‌గా స్వాగతాన్ని పలికారు. ఇక ప్రస్తుతం అక్షయ్ కుమార్ మీద సీన్లను చిత్రీకరించనున్నారు. పరుచూరి గోపాలకృష్ణ, బుర్రా సాయి మాధవ్, తోట ప్రసాద్ ఈ చిత్రానికి రచయితలు. కన్నప్ప సినిమాను పాన్ ఇండియాగా అన్ని భాషల్లోనూ విడుదల చేయబోతోన్న సంగతి తెలిసిందే. కన్నప్ప కథను అందరికీ తెలియపర్చే విధంగా కామిక్ బుక్స్‌ని కూడా రిలీజ్ చేయగా.. వాటికి మంచి స్పందన వచ్చింది.



# అంగరంగ వైభవంగా 'పారిజాత పర్వం' ప్రీరిలీజ్

చైతన్య రావు, సునీల్, శ్రద్ధా దాస్, మాళవిక సతీశన్ ప్రధాన పాత్రల్లో వనమాలి క్రియేషన్స్ బ్యానర్‌పై సంతోష్ కంభంపాటి దర్శకత్వంలో మహీధర్ రెడ్డి, దేవేష్ నిర్మించిన హిలేరియస్ క్రైమ్ కామెడీ ఎంటర్ టైనర్ 'పారిజాత పర్వం'. 'కిడ్నాప్ ఈజ్ ఎన్ ఆర్ట్' అనేది ట్యాగ్ లైన్. ఇప్పటికే విడుదలైన ఈ చిత్రం ప్రమోషనల్ కంటెంట్‌కి మంచి రెస్పాన్స్ వచ్చింది. యాక్షన్, కిడ్నాప్ డ్రామా, ఫన్ ఇలా అన్ని ఎలిమెంట్స్‌ను మేళవించి రూపొందించిన ఈ సినిమా ఏప్రిల్ 19న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో చిత్ర యూనిట్ సోమవారం సాయంత్రం హైదరాబాద్ దసపల్లా హోటల్ లో అంగరంగ వైభవంగా ప్రీరిలీజ్ వేడుకను నిర్వహించింది. 'పారిజాత పర్వం ప్రీ కిడ్నాప్ ఈవెంట్' పేరుతో వెరైటీగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రముఖ నిర్మాత, పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ అధినేత టీజీ విశ్వప్రసాద్ గారు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. 'పారిజాత పర్వం' బిగ్ టికెట్ ను చీఫ్ గెస్ట్, స్టార్ ప్రొడ్యూసర్ టీజీ విశ్వప్రసాద్ గారు లాంచ్ చేశారు. సహ నిర్మాత అనంత్ సాయి మాట్లాడుతూ..''ఈ సినిమా స్టార్ట్ అవడానికి కారణం శ్రద్ధాదాస్, సునీల్ గారు. వాళ్లిద్దరూ ఓకే చెప్పిన వెంటనే సినిమా మొదలు పెట్టాం. ఒక పది పదిహేను నిమిషాలు తప్ప సినిమా మొత్తం నవ్వుతూనే ఉంటారు. సినిమా చాలా అద్భుతంగా వచ్చింది.'అన్నారు నిర్మాత మహీధర్ రెడ్డి మాట్లాడుతూ..''చాలా ప్యాషనేట్ గా ఈ సినిమా చేశాం. సినిమా చాలా బాగా వచ్చింది. ఆర్టిస్టులందరూ చాలా బాగా చేశారు. డైరెక్టర్ సంతోష్ ప్రాణం పెట్టి చేశారు. 19న థియేటర్లలో ఈ సినిమా చూడండి. అందరూ ఎంజాయ్ చేస్తారు.'' నిర్మాత దేవేష్ మాట్లాడుతూ...''నేను నిర్మాతగా కాకుండా ఒక ఆడియన్ గా ఈ సినిమా చూశా. చాలా బాగా వచ్చింది. యాంకర్ సుమ గారిని కిడ్నాప్ చేశాక ఇంకా కాన్ఫిడెన్స్ పెరిగింది. అందరూ ఈ సినిమాను చూసి ఎంజాయ్ చేస్తారని అనుకుంటున్నా.''అన్నారు డైరెక్టర్ సంతోష్ కంభంపాటి మాట్లాడుతూ..''ఈ సినిమా గురించి చెప్పాలంటే.. ఏ సినిమా చేయాలన్నా నిర్మాతలు.. డైరెక్టర్, నటీనటులను నమ్మాలి. కానీ ఇలాంటి సినిమా చేయాలంటే ఇంకా ఎక్కువగా నమ్మాలి. ఎందుకంటే ఇది కన్ఫ్యూజ్ కిడ్నాప్ డ్రామా. దానికి ఒక చిన్న థిన్ లైన్ ఉంటుంది. ఆ లైన్ దాటితే ఆడియన్స్ కన్ఫ్యూజ్ అవుతారు. అలా అయితే ప్రాబ్లం అవుతుంది. అందుకే నా మీద నమ్మకం ఉంచిన నిర్మాతలకు హ్యాట్సాఫ్ చెప్తున్నా. నేను ఏ క్యారెక్టర్ కు ఎవరు కావాలని రాసుకున్నానో వాళ్లందరినీ ఇచ్చారు. మాలాంటి చిన్న సినిమాకు ఎంతో సపోర్ట్ చేస్తున్నవాళ్లకు థ్యాంక్యూ. కీడాకోలాతో చైతన్యరావు నిరూపించుకున్నారు. మిగతావాళ్లంతా ఎంత ఫన్ చేస్తారో నేను ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. 2 గంటల 10 నిమిషాల సినిమా ఇది. ఇందులో ఫస్ట్ 25 మినిట్స్ క్యారెక్టర్స్ గురించి చెప్పడానికి తీసుకున్నా. ఆ టైమ్ తప్ప మిగతా టైమ్ అంతా నవ్వుతూనే ఉంటారు. ఈ సినిమా బాగుంటే ప్రేక్షకులందరూ ఇంకో పదిమందికి చెప్పండి. బాగా లేకపోతే వద్దని చెప్పండి. ఈ నెల 19న థియేటర్లలో మా సినిమాను చూసి ఆదరించండి.''అన్నారు.

# ఓల్డ్ మెమోరీల్లోకి జారుకున్న బ్యూటీ!

ఇండస్ట్రీలో శ్రియ శరన్ జర్నీ గురించి చెప్పాల్సిన పనిలేదు. రెండు దశాబ్దాల ప్రయాణం. ఎన్నో భాషల్లో నటించిన అనుభం. ఎక్కడైనా సత్తా చాటే ప్రతిభ. నాలుగు పదుల వయసులోనే నవ నాయికలా వెలిగిపోవడం ఆమెకే చెల్లింది. ఇంతకు మించి ఆమె లో స్పెషాల్టీ గురించి ప్రత్యేకంగా చెప్పేదేముంది. అందం ముందు నవ నాయికలు సైతం ఆమె ముందు? ఎంతా అనిపించడం...అలా మెయింటెన్ చేయడం ఆమెకే చెల్లింది. ఓబిడ్డకు తల్లైనా! ఇప్పటికే అదే బ్యూటీతో నెట్టింట సంచలనం అవ్వడం శ్రీయ స్పెషాల్టీ. తాజాగా అమ్మడు మళ్లీ ఆనాటి జ్ఞాపకాల్లోకి జారుకుంది. ఓ పాత ఫోటో షూట్ ని మళ్లీ రీ షేర్ చేసి మెమోరీస్ అంటూ రాసుకొచ్చింది. అందులో అమ్మడు సిల్వర్ కలర్ ఫ్లోరల్ దుస్తుల్లో తళుకులీని వైనానికి ఫిదా అవ్వాల్సిందే. పర్ఫెక్ట్ డిజైన్ కి పక్కాగా సెట్ అయింది. మెడలో డ్రెస్ ని మ్యాచ్ చేస్తూ డిజైనర్ నెక్లెస్ తో అంతే అందంగా కనిపిస్తుంది. అమ్మడి అలంకరణ ప్రతీది శ్రియని ఎంతో అందంగా మలిచాయి. ప్రస్తుతం ఈ ఫోటో నెట్టింట వైరల్ గామారింది. పాత ఫోటో అయినా..శ్రీయ ఇప్పటికీ అదే బ్యూటీని మెయింటెన్ చేస్తోంది. ఫోటో పాతేదే అయిన కామెంట్లు మాత్రం కొత్తగానే పడుతున్నాయి. ఇంతకు ముందు చూసిన ఫోటో అని అభిమానులు లైట్ తీసుకోలేదు. తమస్టైల్లో అభిమానం కురిపిస్తూనే ఉన్నారు. ఇక శ్రియ కెరీర్ సంగతి చూస్తే అమ్మడికిప్పుడు సినిమా అవకాశాలు బాగా తగ్గాయి. ఏ భాషలోనూ అవకాశాలు రావడం లేదు. దీంతో టీవీ సిరిస్ ల్లోకి ఎంటర్ అయింది. ప్రస్తుతం `షో టైమ్` అనే సిరీస్ చేస్తుంది. చివరిగా శ్రియ `మ్యూజిక్ స్కూల్` అనే తెలుగు చిత్రంలో నటించింది. అలాగే కన్నడ..తమిళం..మలయాళం చిత్రాల్లో కూడా నటించింది. కానీ తెలుగు.. తమిళ్ ల్లో సక్సెస్ అయినంతగా ఇతర భాషల్లో సక్సెస్ అవ్వలేదు. ఇక నెట్టింట అభిమానులకు నిత్యం ఫోటో షూట్లతో టచ్ లో నే ఉంటుంది. వెకేషన్లకు వెళ్లినా ఆ అనుభూతుల్ని పంచుకుంటుంది.



# 'భవనమ్' ట్రైలర్, సాంగ్‌లకు అనూహ్య స్పందన



హీరోలను స్టార్ హీరోలుగా చేసిన ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ సూపర్ గుడ్ ఫిలిమ్స్ మరో క్రేజీ ప్రాజెక్ట్ తో ప్రేక్షకుల ముందుకు వస్తోంది. సప్తగిరి, ధనరాజ్, షకలక శంకర్, అజయ్, మాళవిక సతీషన్, స్నేహ ఉల్లాల్ ప్రధాన పాత్రలలో బాలాచారి కూరెళ్ల దర్శకత్వంలో రూపొందిన సస్పెన్స్ థ్రిల్లర్ 'భవనమ్'. సూపర్ గుడ్ ఫిల్మ్స్ సమర్పణలో ఆర్ బి చౌదరి, వాకాడ అంజన్ కుమార్, వీరేంద్ర సీర్వి ఈ చిత్రాన్ని నిర్మించారు. ఇటీవలే 'భవనమ్' ఫస్ట్ లుక్, టీజర్ ని విడుదల చేయగా అనూహ్య స్పందన లభించింది. తాజాగా ఈ సినిమా ట్రైలర్ ను, జానపద పాటయైన యాదమ్మ.. సాంగ్ ను మంగళవారంనాడు ప్రసాద్ ల్యాబ్ లో విడుదలచేసి విలేకరులకు ప్రదర్శించారు. ఈ సాంగ్ జానపద బాణీలతో వుంటూ అలరించింది. ట్రైలర్ మరింత ఆకట్టుకుంది. అనంతరం ఆర్.బి. చౌదరి మాట్లాడుతూ,మా బేనర్ లో ఇది 95 వ సినిమా. మలయాళంలో 96 వ సినిమా చేస్తున్నాం. అలాగే 97, 98 సినిమాలు కూడా షూటింగ్ జరుపుకుంటున్నాయి. త్వరలో 100 సినిమాలకు చేరుకోబోతున్నాం. దర్శకుడు బాలాచారి భవనమ్ సినిమాను చక్కగా తీశాడు. ఆల్ రెడీ సాంగ్స్ వెరీ గుడ్. సంగీత దర్శకుడు చరణ్ గొప్ప టాలెంట్ పర్సన్. ఇందులో పనిచేసిన అందరికీ మంచి విజయం రావాలని కోరుకుంటున్నానని అన్నారు. చిత్ర దర్శకుడు బాలాచారి మాట్లాడుతూ, సూపర్ గుడ్ బేనర్ లో ఇరవై ఏళ్ళ నాడు విద్యార్థి చేశాను. మరోసారి చౌదరి గారు అవకాశం ఇచ్చారు. చరణ్ అర్జున్ సంగీతం ఈ సినిమా చాలా ప్లస్ అవుతుంది. విఎస్ ఆర్. బ్యాక్ గ్రౌండ్ మ్యూజిక్, కెమెరా పనితనంతో మరింత బాగా భవనమ్ సినిమా వచ్చింది అన్నారు.



# మార్కెట్ మహాలక్ష్మి పక్కా ఫ్యామిలీ ఎంటర్‌టైనర్

: దర్శకుడు వియస్ ముఖేష్

బి2పి స్టూడియోస్ బ్యానర్ లో కేరింత మూవీ ఫేమ్ హీరో పార్వతీశం, నూతన పరిచయం హీరోయిన్ ప్రణీకాన్వికా జంటగా నటిస్తున్న చిత్రం 'మార్కెట్ మహాలక్ష్మి'. డిఫరెంట్ కాన్సెప్ట్‌తో రాబోతున్న ఈ మూవీకి కథ, డైలాగ్స్ ,స్క్రీన్ ప్లే, దర్శకత్వం ఇలా అన్ని బాధ్యతలను వియస్ ముఖేష్ నిర్వహించారు. ఈ చిత్రం ప్రమోషనల్ కంటెంట్ కి అద్భుతమైన స్పందన వచ్చింది. అఖిలేష్ కలారు నిర్మించిన ఈ చిత్రం ఏప్రిల్ 19న థియేటర్ లో రిలీజ్ కానుంది. మూవీ యూనిట్ ప్రమోషన్స్ లో బిజీ ఉండగా, ఈ క్రమంలో దర్శకుడు వియస్ ముఖేష్ మీడియాతో ముచ్చటించి సినిమా గురించి ఆసక్తికర విషయాలను తెలిపారు. నా పేరు విఎస్ ముఖేష్. YouTube ప్లాట్ ఫామ్ లో దాదాపు 100+ షార్ట్ ఫిలిమ్స్ చేశాను. అలా ఒకరోజు నేను అఖిలేష్ గారిని కలవడం "మార్కెట్ మహాలక్ష్మి" స్క్రిప్ట్‌ను నరేట్ చేయడం జరిగింది. "మార్కెట్ మహాలక్ష్మి" స్క్రిప్ట్ నాకు బాగా నచ్చింది. చాలా మంది తమ సినిమాలలో కొత్త పాయింట్ ని టచ్ చేశామని చెప్తుంటారు. అలానే మేము కూడా నిజాయితీగా, ఇప్పటి వరకు ఆడియన్స్ కి తెలియని ఒక కొత్త పాయింట్‌ను టచ్ చేసాము. ఆ మేజర్ పాయింట్ ని ప్రమోషన్ల కోసం ఉపయోగించుకోవడం నాకు ఇష్టం లేదు. అందుకే టీజర్, ట్రైలర్‌లో చూపించలేదు. ఆ కొత్త పాయింట్ అందర్నీ ఆకట్టుకుంటుందని ఆశిస్తున్నాము. "మార్కెట్ మహాలక్ష్మి" పూర్తి లవ్ స్టోరీ మరియు ఫ్యామిలీ ఎంటర్టైనర్. నిజ జీవితంలో నాకు తెలిసిన ఒక ఫ్రెండ్ కూరగాయలు అమ్మే అమ్మాయిని ప్రేమించి, పెళ్లి చేసుకున్నాడు. అది బేస్ చేసుకొని సినిమా కథ గా రాయడం జరిగింది. రియల్ లవ్ స్టోరీ ఆధారంగా తెరకెక్కిన చిత్రమిది. వాస్తవికత కు దగ్గర గా ఈ చిత్రాన్ని తెరకెక్కించాము. అల్లాగే, నేను మార్కెట్‌లో కొంతమంది వ్యక్తులను కూడా గమనించాను. "మార్కెట్ మహాలక్ష్మి" బ్యాక్ గ్రౌండ్ స్కోర్ మరియు పాటలు అద్భుతంగా మరియు ఫ్రెష్ ఫీల్ కలుగుతుంది. థియేటర్లలో ఒకసారి సినిమా చూస్తే, మీకు ఆ ఫీల్ కలుగుతుంది. మా సినిమా అందరికీ నచ్చుతుంది. థియేటర్లలో నా సినిమాను ఒక్కరు చూసినా, తప్పకుండా నచ్చుతుందని నమ్మకంతో చెప్పగలను.



# 'సిల్క్ శారీ ' ఫస్ట్ లుక్ పోస్టర్ , టీజర్ లాంచ్ !

చాహత్ బ్యానర్ పై కమలేష్ కుమార్ నిర్మాణ సారధ్యంలో తెరకెక్కుతున్న తాజా చిత్రం సిల్క్ శారీ . ప్రముఖ హీరో గా వెబ్ సిరీస్ లో మంచి గుర్తింపు తెచ్చుకొన్న వాసుదేవ్ రావు హీరో గా రీవా చౌదరి మరియు ప్రీతీ గోస్వామి హీరోయిన్స్ గా టి . నాగేందర్ స్వీయ దర్శకత్వంలో రొమాంటిక్ లవ్ స్టోరీ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. ప్రముఖ ప్రొడ్యూసర్ రాజకందుకూరి గారి చేతుల మీదుగా ఈ చిత్రానికి సంబంధించిన ఫస్ట్ లుక్ పోస్టర్ మేకర్స్ విడుదల చేశారు. రాజ్ కందుకూరి గారు మాట్లాడుతూ, సినిమా టైటిల్ సిల్క్ శారీ అద్భుతంగా గ్రాండియర్ ఉందని , డైరెక్టర్ నుండి ఆశించిన అద్భుతమైన పనితనం కనిపించింది . టీజర్ మరియు ఫస్ట్ లుక్ చాల బాగున్నాయి అని .. ప్రొడ్యూసర్ గారికి మరియు డైరెక్టర్ గారికి పేరుతో పాటు మనీ కూడా రావాలి అని ఆశిస్తున్నాను . ప్రేక్షకులను ఆకట్టుకునే సినిమా ఈ సిల్క్ శారీ పై నమ్మకాన్ని చేశాడు. హీరోగా నటిస్తున్న వాసుదేవ్ రావు మాట్లాడుతూ మా డైరెక్టర్ నాగేందర్ ఒక మంచి సబ్జెక్టు తో ఈ సినిమా ని తెరకెక్కించారు. ప్రొడ్యూసర్ గారు ఎక్కడ ఖర్చుకు వెనకాడకుండా మంచి చిత్రాన్ని నిర్మించారు . టైటిల్ రిలీజ్ చేసినందుకు రాజుకందుకూరి గారికి థాంక్స్ చెప్పకుంటున్నాను . బలమైన కథ, దానికి తగ్గట్టుగానే డ్రామా సన్నివేశాలను అద్భుతంగా రాసుకొని ఓ ఆసక్తికరమైన సంఘటన చుట్టూ "సిల్క్ శారీ " చిత్రాన్ని రూపొందిస్తున్నారు. ఈ చిత్రం కచ్చితంగ ప్రేక్షకులను ఆకట్టుకుంటుందని, మేకర్స్ నమ్మకం వ్యక్తం చేస్తున్నారు.